మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | మంగళవారం | 9-09-2025 | సంపుటి : 14 | సంచిక :94 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Tuesday | 9-09-2025 | Volume :14 | Issue:94 | Pages:8 | Cost : 3 |


విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న

నమస్తే హైదరాబాద్

తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం

కొత్తవారికి అవకాశం

Ph: 9912580066


### నెత్తి మీద నీళ్లు చల్లుకుంటే చేసిన

# పాపాలు పోవు



**హైదరాబాద్, సెప్టెంబర్ 08 (నమస్తే హైదరాబాద్)** నిజాం సర్కార్ దూరదృష్టితో జంట జలాశయాలను నిర్మించడం వల్లే నగరానికి వచ్చిన వాళ్లకు తాగునీరు అందుతోందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సోమవారం నాడు హైదరాబాద్ సమీపంలోని గండిపేట వద్ద గోదావరి ఫేజ్ 2, 3కి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అందులో భాగంగా హైదరాబాద్ జల మండలి ఆధ్వర్యంలో నిర్మించిన 16 జలాశయాలను ఆయన ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఆనాటి మున్సిపల్ మంత్రి శామీర్‌పేట వద్ద గోదావరి నీళ్లు నెత్తి మీద చల్లుకున్నారని గుర్తు చేశారు. నెత్తి మీద నీళ్లు చల్లుకుంటే మీరు చేసిన పాపాలు ఎక్కడికి పోవంటూ బీఆర్ఎస్ నేతలకు ఆయన చురకలంటించారు. మూసీ నదిలో ప్రవహించే నీరు విషంగా మారి పశువులు, మనుషుల ప్రాణాలు తీస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ నది నల్గొండకు విషాన్ని మోసుకెళ్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే ఎవరు ఏమన్నా మూసీ నది

2లో

### వాస్తవాలు చెబితే

# తప్పు పట్టిన బీఆర్ఎస్



**హైదరాబాద్, సెప్టెంబర్ 08 (నమస్తే హైదరాబాద్)** బీఆర్ఎస్ పార్టీ అగ్రనాయకత్వంపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మరోసారి నిప్పులు చెరిగారు. పాలన పరంగా రాష్ట్రాన్ని బీఆర్ఎస్ పార్టీ నాశనం చేసిందని మండిపడ్డారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణలో ఆర్థిక సంక్షోభాన్ని సృష్టించారని విమర్శించారు. సోమవారం గాంధీభవన్‌లో టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మేడిగడ్డ అంశంపై తాము మాట్లాడితే.. కాంగ్రెస్ పార్టీ రాజకీయాలు చేస్తోందంటూ బీఆర్ఎస్ నేతలు విమర్శిస్తున్నారని తెలిపారు. మేడిగడ్డ కుంగిందని వాస్తవాలు చెప్పిన కాంగ్రెస్ పార్టీని బీఆర్ఎస్ నేతలు తప్పుపడుతున్నారన్నారు. హరీష్ రావు, సంతోష్ రావులు కాళేశ్వరం ప్రాజెక్టులో దోచుకున్నారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో దోచుకోవడం వల్లే.. కేసీఆర్ రెండో సారి తన కేబినెట్‌లో హరీశ్ రావును అవకాశం ఇవ్వలేదని ఆయన వివరించారు. తెలంగాణలో పాలనతోపాటు ఆర్థిక పరంగా గాడిన పెడుతున్నామని చెప్పారు. పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు పంపిణీ కార్యక్రమం చరిత్రలో నిలిచి పోతుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు.. అధికారంలోకి రాగానే రుణ మాఫీ చేశామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. 9 రోజుల్లో రూ. 9 వేల కోట్లు రైతు భరోసా కింద ఇచ్చామన్నారు. దేశంలోనే రైతులకు ఏ రాష్ట్రం చేయని విధంగా తెలంగాణలోని కాంగ్రెస్ పార్టీ చేసిందని పేర్కొన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం.. దాదాపు రూ. లక్ష కోట్లు సంక్షేమ కోసం ఖర్చు చేసిందన్నారు. ఎన్నికల ముందు రాహుల్ గాంధీ కుల గణన చేస్తామన్నారని.. ఆ ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో కుల గణన చేసి చూపించామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఇక స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ల కోసం బిల్లులు తీసుకొని వచ్చామన్నారు. అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వం.. రిజర్వేషన్లకు ముకుతాడు వేసిందని విమర్శించారు. ఎల్లంపల్లి, నెట్టెంపాడు ,శ్రీశైలం, నాగార్జున సాగర్, దేవాదుల ప్రాజెక్టులు మనమే నిర్మించామని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఆయన గుర్తు చేశారు.

# ఉప రాష్ట్రపతి ఎన్నికకు బీఆర్ఎస్ దూరం..


**హైదరాబాద్, సెప్టెంబర్ 8 (నమస్తే హైదరాబాద్)** రేపు జరుగనున్న భారత ఉప రాష్ట్రపతి ఎన్నికలకు దూరంగా ఉండాలని బీఆర్ఎస్ పార్టీ ఒక నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తోంది. ఎన్డీఏ, ఇండియా కూటమి.. రెండూ తెలంగాణకు ద్రోహం చేశాయంటోన్న బీఆర్ఎస్ ఈ ఎన్నికల్లో తటస్థ వైఖరి అవలంభించాలని చూస్తున్నట్టు సమాచారం. ఉప రాష్ట్రపతి ఎన్నికలకు దూరంగా ఉండాలని కేసీఆర్ నిర్ణయం తీసుకున్నట్టు, ప్రస్తుతం దేశ రాజకీయ పరిస్థితుల నేపధ్యంలో ఇదే సరైన నిర్ణయమని బీఆర్ఎస్ అధినేత భావిస్తున్నట్టుగా ఆ పార్టీ వర్గాల్లో వినిపిస్తోంది. దీనికి సంబంధించి నేడు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అధికారికంగా ప్రకటన చేసే అవకాశం ఉంది. బీఆర్ఎస్ కు రాజ్యసభలో నలుగురు సభ్యులు ఉన్న సంగతి తెలిసిందే. బీఆర్ఎస్ తాజా నిర్ణయంతో తెలంగాణ కాంగ్రెస్ అగ్గి మీద గుగ్గిలమవుతోంది. బీఆర్ఎస్– బీజేపీ చీకటి ఒప్పందం బట్టబయలు అయిందని



ఆ పార్టీ విమర్శిస్తోంది. ఉపరాష్ట్రపతి ఎన్నికకు దూరం ఉండడం పరోక్షంగా బీజేపీకి మేలు చేయడం మాత్రమే అని చెడ్డీలు వేసుకొని రాజకీయాలను టీవీలో చూసే పిల్లవాడికి కూడా తెలుసు అంటూ ఆ పార్టీ అధికార ప్రతినిధి సామ రామ్మోహన్ రెడ్డి విమర్శించారు. ఈ మేరకు ఆయన తన ఎక్స్ సందేశంలో పేర్కొన్నారు. ఇదే బీఆర్ఎస్– బీజేపీ అసలు స్వరూపమని కూడా సామా విమర్శించారు.

# దేశంపై ప్రేమ ఉంటే నన్ను గెలిపించండి

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 8 (నమస్తే హైదరాబాద్)** దేశం పట్ల ప్రేమ ఉంటే తనను ఉప రాష్ట్రపతిగా గెలిపించాలని ఇండియా కూటమి తరఫున బరిలో నిలిచిన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి.. పార్లమెంటు సభ్యులను కోరారు. తాను వ్యక్తిగా మద్దతు కోరడం లేదని, సర్వసత్తాక ప్రజాస్వామ్య రిపబ్లిక్‌గా భారతదేశ విలువలను గౌరవించేందుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్నికల్లో ఏ రాజకీయ పార్టీకీ విధేయంగా ఉండాల్సిన అవసరం లేదని, ఏ పార్టీ విప్ జారీ చేయదని తెలిపారు. రహస్య బ్యాలెట్ ప్రకారం ఓటింగ్ జరుగుతుందని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరికీ తమ అంతరాత్మ ప్రభోదాన్ని అనుసరించాల్సిన నైతిక బాధ్యత ఉందన్నారు. ఈ మేరకు ఉభయ సభల ఎంపీలకు జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ఆదివారం లేఖ రాశారు. తనను ఎన్నుకుంటే.. పార్లమెంట్ సంప్రదాయాన్ని కాపాడినట్లు, చర్చల హుందాతనాన్ని పునరుద్ధరించినట్లు అవుతుందన్నారు.



తనకు ఓటు వేయడం భారతదేశ స్ఫూర్తికి ఓటు వేయడమేనని, భవిష్యత్తు తరాలు గర్వపడేలా మన రిపబ్లిక్‌ను కాపాడాలని పిలుపునిచ్చారు. దేశంలో ప్రజాస్వామిక విలువలు క్షీణిస్తున్నాయని, హక్కులు ప్రమాదంలో పడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య హక్కులను కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. కొన్ని దశాబ్దాల పాటు ప్రజాసేవలో అనుభవం ఉన్న తనకు ప్రజాస్వామ్య తీరుతెన్నులు తెలుసునని జస్టిస్ సుదర్శన్‌రెడ్డి తెలిపారు. తనకు అవకాశమిస్తే పార్లమెంటరీ

2లో

# ఉప రాష్ట్రపతి ఎన్నికలో తొలి ఓటు వేసేది ఎవరంటే..

**పార్లమెంటు వర్షాకాల సమావేశాల తొలి రోజు జగ్‌దీప్ ధన్‌ఖడ్ ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేశారు. దీంతో ఆ పదవికి ఎన్నిక అనివార్యమైంది. ఎన్డీయే అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్, ఇండియా కూటమి అభ్యర్థి బి.సుదర్శన్ రెడ్డి మధ్య ముఖాముఖీ పోరు నెలకొంది.**



**న్యూఢిల్లీ సెప్టెంబర్ 8 (నమస్తే హైదరాబాద్)** "బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే , విపక్ష కాంగ్రెస్ సారథ్యంలోని 'ఇండియా' కూటమి ప్రతిష్మాత్మకంగా భావిస్తున్న ఉప రాష్ట్రపతి ఎన్నిక మంగళవారం నాడు జరగనుంది. ఈ ఎన్నికలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తొలి ఓటు వేయనున్నారు. పంజాబ్, హర్యానా ఎంపీలతో కలిసి ప్రధాని తన ఓటు హక్కును వినియోగించుకుంటారని పార్టీ వర్గాలు తెలిపాయి. కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు, రామ్మోహన్ నాయుడు, శివసేన ఎంపీ శ్రీకాంత్ షిండేలను ఉప రాష్ట్రపతి ఎన్నికలకు ఎలక్షన్ ఏజెంట్లుగా నియమించారు. మరి కొద్ది గంటల్లో ఉపరాష్ట్రపతి ఎన్నిక జరగనున్న నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎన్డీయే ఎంపీలకు సోమవారం రాత్రి 8 గంటలకు డిన్నర్ ఇస్తున్నారు. ఓటింగ్ సందర్భంగా ఎంపీల మధ్య పూర్తి సమన్వయం, ఐక్యతకు ఈ తరహా విందు సమావేశాలు ఎంతో ఉపకరిస్తుంటాయని ఎన్డీయే సీనియర్ నేత ఒకరు తెలిపారు. తమ ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కు ఎన్డీయే భాగస్వాముల నుంచి పూర్తి మద్దతు ఉందని చెప్పారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాల తొలిరోజు జగ్‌దీప్ ధన్‌ఖడ్ ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేశారు. దీంతో ఆ పదవికి ఎన్నిక అనివార్యమైంది. ఈ ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్, ఇండియా కూటమి అభ్యర్థి బి.సుదర్శన్ రెడ్డి మధ్య ముఖాముఖీ పోరు నెలకొంది. ఉభయసభల్లోని ఎంపీలు ఉపరాష్ట్రపతిని ఎన్నుకుంటారు. రాజ్యాంగంలోని 64, 68 అధికరణలోని నిబంధనల కింద ఉపరాష్ట్రపతి ఎన్నిక జరుగుతోంది. ఈ ఎన్నికలను ఎలక్షన్ కమిషన్ నోటిఫై చేసింది. సీక్రెట్ బ్యాలెట్ పద్ధతిలో ఓటింగ్ జరగనుంది.

# బీజేపీ రాష్ట్ర కమిటీ ఏర్పాటు..

**హైదరాబాద్, సెప్టెంబర్ 08 (నమస్తే హైదరాబాద్)** తెలంగాణ రాష్ట్ర బీజేపీ కమిటీలో గోషా మహల్ నియోజకవర్గానికి చోటు దక్కక పోవడంపై గోషా మహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన స్పందించారు. భారతీయ జనతా పార్టీ గౌరవాన్ని గోషా మహల్ నియోజకవర్గానికి చెందిన కార్యకర్త మూడు సార్లు కాపాడారని గుర్తు చేశారు. అలాంటి నియోజకవర్గంలోని బీజేపీ కార్యకర్తను రాష్ట్ర కమిటీలో నియమించడానికి మీకు ఒక్కరు కూడా కనిపించ లేదా? అంటూ ఆ పార్టీ రాష్ట్ర నాయకత్వాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బీజేపీ ఒకే ఒక్క అసెంబ్లీ స్థానాన్ని గెలుచుకుందని గుర్తు చేశారు. అలాంటి గోషామహల్‌లోని బీజేపీ

2లో



# నెత్తి మీద నీళ్లు చల్లుకుంటే చేసిన పాపాలు పోవు

ప్రక్షాళన చేస్తున్నామని స్పష్టం చేశారు.హైదరాబాద్ ప్రజల దాహార్తి తీర్చేందుకే ఈ ప్రాజెక్టు అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రపంచ దేశాల్లోనే హైదరాబాద్‌కు గొప్ప పేరుందని గుర్తు చేశారు. హైదరాబాద్‌లో ప్రతి ఒక్కరికీ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ఏడాదికి 3 శాతం జనాభా హైదరాబాద్‌కు వలస వస్తోందని గణాంకాలతో సహా వివరించారు. తాగు నీటి అవసరాలు అంతకంతకూ పెరుగుతున్నాయని చెప్పారు. వేసవి వచ్చిందంటే సచివాలయం ఎదుట నిరసనలు ఉండేవని గుర్తు చేసుకున్నారు. పీజేఆర్ పోరాటంతోనే హైదరాబాద్‌కు మంజీరా జలాలు వచ్చాయన్నారు.హైదరాబాద్‌కు దాహార్తి తీర్చింది కాంగ్రెస్ ప్రభుత్వాలేనన్నారు సీఎం రేవంత్ రెడ్డి. నల్గొండ ప్రజల కోరిక మేరకే మూసీ ప్రక్షాళన చేస్తున్నామని వివరించారు. మూసీ ప్రక్షాళనపై ఎవరు అడ్డం పడ్డా ముందుకెళ్తున్నామన్నారు. మూసీ కాలుష్యం నుంచి నల్గొండ ప్రజలకు విముక్తి కల్పిస్తామని చెప్పారు. మూసీలో హైదరాబాద్ డ్రైనేజీ కలవకుండా చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. మూసీ పునరుజ్జీవంతో హైదరాబాద్‌కు తాగునీరు అందుతుందన్నారు. నల్గొండ ఫ్లోరైడ్ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

కొందరు తాటిచెట్టులా పెరిగినా బుద్ధి మాత్రం పెరగలేదంటూ ప్రతిపక్ష నేతకు చురకలంటించారు. మల్లన్నసాగర్ నుంచి గోదావరి జలాలు తీసుకు రావట్లేదన్నారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచే హైదరాబాద్‌కు గోదావరి జలాలు వస్తున్నాయని వివరించారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు కట్టింది కాంగ్రెస్ పార్టీనేనని గుర్తు చేశారు. ప్రాణహిత–చేవెళ్లతో రంగారెడ్డి జిల్లాను సస్యశ్యామలం చేస్తామన్నారు. త్వరలో మహారాష్ట్ర వెళ్లి అక్కడి సీఎంతో మాట్లాడతానన్నారు. తుమ్మడిహట్టి దగ్గర ప్రాజెక్టు నిర్మాణంపై వారితో చర్చలు జరుపుతామని తెలిపారు.

పదేళ్లలో మూసీ ప్రక్షాళనపై కేసీఆర్ ఎందుకు ఆలోచించలేదని ప్రశ్నించారు. మూసీ నది ప్రక్షాళన హైదరాబాదులో ఎందుకు చేసుకోకూడదంటూ ప్రతిపక్షాలను ఆయన సూటిగా ప్రశ్నించారు. మోదీ, యోగి ఆదిత్యనాథ్, రేఖా గుప్తా తమ తమ రాష్ట్రాల్లోని నదులను ప్రక్షాళన చేసుకోవచ్చా? అంటూ వ్యంగ్యంగా బీజేపీ నేతలను ప్రశ్నించారు. మూసీ ప్రక్షాళనతో కాంగ్రెస్ పార్టీకి మంచి పేరు వస్తుందనే వారి భయమన్నారు. మూడు నెలల్లో ప్రపంచ నగరాల్లో హైదరాబాద్‌ను మేటిగా తీర్చిదిద్దుతామని చెప్పారు. కాంగ్రెస్ సీఎంల ప్రణాళికల వల్లే హైదరాబాద్ ఈ స్థాయికి చేరుకుందని వివరించారు. కడుపులో విషం పెట్టుకుని ప్రాజెక్టులు ఆపకండంటూ ప్రతిపక్షాలకు ఆయన సూచించారు. కలిసి రండి.. హైదరాబాద్‌ను మరింత అభివృద్ధి చేసుకుందామంటూ పిలుపునిచ్చారు. ఎవరెన్ని కుట్రలు చేసినా తమ ప్రభుత్వం తిప్పికొడుతుందన్నారు.

మూసీ పునరుజ్జీవ పథకానికి శ్రీకారంలో భాగంగా ఈ రోజు.. గోదావరి డ్రింకింగ్ వాటర్ స్కీమ్‌కు సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ చెరువులను మంచినీటితో నింపేలా ప్రణాళికలు రూపొందించారు. గోదావరి డ్రింకింగ్ వాటర్ స్కీమ్ ఫేజ్ %×× ఓ ×××% పథకాలకు ప్రణాళికలు సిద్ధం చేశారు. రూ.7,658 కోట్లతో హ్యామ్ విధానంలో ఈ ప్రాజెక్టును ప్రభుత్వం చేపడుతుంది. రెండేళ్లలో ఈ ప్రాజెక్టు పూర్తి చేయాలని తెలంగాణ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న సంగతి తెలిసిందే.

## దేశంపై ప్రేమ ఉంటే నన్ను గెలిపించండి

సంప్రదాయాలను నిష్పాక్షికంగా, హుందాగా పరిరక్షిస్తానని హామీ ఇచ్చారు. తాను మాజీ ఉప రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను అనుసరిస్తూ జాతీయ ప్రయోజనాలను కాపాడతానన్నారు. తక్షణ రాజకీయ ఒత్తిళ్లకు లోను కాకుండా.. సమాఖ్య స్ఫూర్తిని పరిరక్షిస్తానని, నిబంధనల్ని అమలు చేయడంతోనే సరిపెట్టుకోకుండా చర్చల పవిత్రతను కాపాడుతానని హామీ ఇచ్చారు.

## బీజేపీ రాష్ట్ర కమిటీ ఏర్పాటు..

కార్యకర్తలను మరిచిపోయారా? అంటూ పార్టీ అగ్రనాయకత్వానికి ఆయన చురకలు అంటించారు. ఇంకా ఎన్ని సంవత్సరాలు మీరు.. తమ బీజేపీ కార్యకర్తలను దూరంగా ఉంచి వారిని అన్యాయం చేస్తారంటూ పార్టీ అగ్రనాయకత్వంపై నిప్పులు చెరిగారు. రాష్ట్ర కమిటీలో 12 మంది సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధి నుంచే ఉన్నారని ఈ సందర్భంగా ఆయన వివరించారు. అంటే.. ఇది రాష్ట్ర కమిటీనా? లేకుంటే సికింద్రాబాద్ పార్లమెంట్ కమిటీనా? అనేది అర్థం కావడం లేదంటూ ఎమ్మెల్యే రాజా సింగ్ సందేహం వ్యక్తం చేశారు.రాష్ట్ర కమిటీని ప్రకటించిన చీఫ్..

పార్టీ రాష్ట్ర కమిటీని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు సోమవారం ప్రకటించారు. ఈ కమిటీని 22 మందితో ఏర్పాటు చేశారు. ఏడు మోర్చాలకు రాష్ట్ర అధ్యక్షులను ఈ సందర్భంగా ప్రకటించారు. ఎనిమిది మంది వైస్ ప్రెసిడెంట్లు, ముగ్గురు జనరల్ సెక్రటరీలు, ఏడుగురు సెక్రటరీలు, కోశాధికారులు, సంయుక్త కోశాధికారులు, ముఖ్య అధికార ప్రతినిధిలను నియామించారు.అయితే ఈ కమిటీలో అత్యధిక సంఖ్యలో సికింద్రాబాద్ లోక్‌సభ పరిధిలోని పదవులు పొందిన వారిలో ఉన్నారు. ఈ నేపథ్యంలో ఈ కమిటీ ప్రకటించిన కొన్ని నిమిషాలకే గోషా మహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ స్పందించారు. అదీకాక ఇటీవల రాష్ట్ర బీజేపీ అధ్యక్ష పదవికి ఎన్నిక జరిగింది. ఈ ఎన్నికల్లో తాను సైతం నామినేషన్ వేసేందుకు గోషా మహల్ ఎమ్మెల్యే నాంపల్లిలోని బీజేపీ కార్యాలయానికి చేరుకున్నారు. కానీ ఆయన్ని కార్యాలయంలోనికి అనుమతించ లేదు. ఈ నేపథ్యంలో ఆగ్రహించిన రాజా సింగ్.. బీజేపీకి రాజీనామా చేశారు. అదే సమయంలో.. రాష్ట్రంలోని బీజేపీ నేతలపై ఆయన తీవ్ర విమర్శలు గుప్పించిన విషయం విదితమే. ఇక రాజా సింగ్ రాజీనామా లేఖను పార్టీ అగ్రనాయకత్వం వెంటనే ఆమోదించిన సంగతి తెలిసిందే.

## రోడ్డు మరమ్మతులు పనులను పరిశీలించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**నమస్తే హైదరాబాద్ ,శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి డివిజన్ నల్లగండ్ల మెయిన్ రోడ్డు పూర్తిగా గుంతల మయమైపోవడంతో వాహనదారులు ట్రాఫిక్ సమస్య ఎదుర్కొంటున్న నేపథ్యంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ సంబంధిత అధికారులతో చర్చించి వెంటనే సీసీ ప్యాచ్ వర్క్ పనులను చేపట్టాలని ఆదేశించారు. జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులు వెంటనే స్పందించి ప్యాచ్ వర్క్ పనులను పూర్తి చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం మాట్లాడుతూ ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకు వస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు.

# పాలకుర్తి నియోజకవర్గానికి 21 కోట్ల రోడ్ల నిధులు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ హామీ.





**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో మైనారిటీల సంక్షేమ, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ని పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మంత్రి ఆప్యాయతతో ఎమ్మెల్యే ని "చెల్లి బాగున్నావా అంటూ పలకరించగా, వారు కూడా "అన్నా నేను బాగున్నాను, మీరు బాగున్నారా?" అని ప్రత్యుత్తరమిచ్చారు. ఇరువురి మధ్య ఈ సోదరభావపూర్వక సంభాషణ స్నేహపూర్వక వాతావరణాన్ని నెలకొల్పింది.. తర్వాత ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాలకుర్తి నియోజకవర్గంలోని తండాలు, గూడాలలో రహదారుల దయనీయ పరిస్థితిని వివరించారు. గత పది సంవత్సరాలుగా ఏ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆమె వాపోయారు. రహదారుల మరమ్మతులకు తక్షణం నిధులు కేటాయించాలని మంత్రి ని అభ్యర్థించారు.. ఎమ్మెల్యే అభ్యర్థనను ఆలకించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ వెంటనే స్పందించి 21 కోట్ల రూపాయలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.. ఈ సందర్భంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాలకుర్తి ప్రజల తరపున మంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిధుల మంజూరుతో తండాలు, గూడాలకు సౌకర్యవంతమైన రోడ్లు ఏర్పడి, ప్రజలకు రాకపోకలు సులభతరం కానున్నాయి అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.. నిధుల మంజూరు వార్త వెలువడగానే పాలకుర్తి నియోజకవర్గ ప్రజల్లో ఆనందం వెల్లివిరిసింది.

# అక్రమ కట్టడాలపై అధికారుల కొరడా







**మేడిపల్లి ,సెప్టెంబర్ 8 (నమస్తే హైదరాబాద్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అక్రమంగా నిర్మించిన అక్రమ కట్టడాలపై అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. ఒకటో వార్డు సర్వేనెంబర్ 49/2లో అక్రమంగా నిర్మించిన ఓ షెడ్డు ను అధికారులు తొలగించారు. ఈ షెడ్ పై వచ్చిన ఫిర్యాదుల మేరకు పీర్జాదిగూడ కమిషనర్ మరియు మేడిపల్లి మండల తాసిల్దార్ స్పందించి తమ సిబ్బంది సహాయంతో అక్రమ కట్టడాన్ని నేలమట్టం చేశారు ఇకపై ఎంతటి వారైనా ఇలాంటి అక్రమ కట్టడాలను నిర్మిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

# సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పీర్జాదిగూడ కార్పొరేషన్ ఎదుట ధర్నా

**భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లని మరియు డ్రైనేజీ వ్యవస్థల్ని వెంటనే పునరుద్ధించండి**

**సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రచ్చ కిషన్**





**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్):** మేడిపల్లి మండలం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సిపిఐ పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో పిర్జాదిగూడ కార్పొరేషన్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించి వినతిపత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రచ్చ కిషన్ మాట్లాడుతూ పిజ్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భారీ వర్షాలకు అన్ని డివిజన్లో దెబ్బతిన్న రోడ్లని మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మరియు మ్యాన్ వాళ్లను వెంటనే మరమ్మతులు చేయాలని మున్సిపల్ అధికారులను కోరారు. అలాగే ప్రధాన రోడ్ల పై ఉన్న ఐమాక్స్ లైట్లు కొన్నిచోట్ల పనిచేయడం లేదని కొన్ని కాలనీలో గుంతలలో నీళ్లు నిలవడం వల్ల దోమల ప్రబలి అంటువ్యాధులు ప్రజలకు బారిన పడే అవకాశం ఉంది కావున వెంటనే ఎక్కడెక్కడ అయితే గుంతలలో నీరు నిలిచాయో వాటిని తొలగించాలని మరియు భగత్ సింగ్ నగర్ కాలనీలో త్రాగునీరు సక్రమంగా రావడం లేదని వెంటనే కాలనీవాసులకు త్రాగునీరు క్రమం తప్పకుండా నీళ్లు వదలాలని మరియు భగత్ సింగ్ నగర్ కాలనీలో స్ట్రీట్ లైట్ సరిగ్గా లేకపోవడంతో కాలనీవాసులు ఇబ్బందులకు గురవుతున్నారని మరియు భగత్ సింగ్ నగర్ కాలనీలో సీ.సీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ప్రజావాణిలో వినతి పత్రం ఇవ్వడం జరిగినది తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. జిల్లా మహిళా సమాఖ్య కార్యదర్శి జే లక్ష్మి, మేడిపల్లి మండల సహాయ కార్యదర్శిలు సిహెచ్ మాధవి, జి నాగరాజు ఏఐటీయూసీ మండల కార్యదర్శి దండు రమేష్, బీసీ సంఘం జిల్లా నాయకులు బాపురాజు, కె.ప్రమీల, బి కే యం యు మండల కార్యదర్శి అధ్యక్షులు కే మహాలక్ష్మి, బి ఐలయ్య మేడిపల్లి మండలం సిపిఐ పార్టీ నాయకులు ఇస్తారి, సోమరాజు, ఆండాలు, బొందయ్య, జ్యోతి, రమాతార, నర్సమ్మ, భారతి, మణెమ్మ, రాజమ్మ, నర్సమ్మ, లక్ష్మమ్మ, సరిత, సత్తమ్మ, వెంకటమ్మ, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం

**నమస్తే హైదేరాబద్,శేరిలింగంపల్లి :** చందానగర్ పరిధిలోని న్యూ గుడ్ షెఫర్డ్ హైస్కూల్ లో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ విద్యార్థిని విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పండ్లు, బిస్కెట్లు అందజేశారు. ఈ సందర్భంగా రామస్వామి యాదవ్ మాట్లాడుతూ మానవుని సర్వతోముఖాభివృద్ధి కేవలం విద్య తోనే సాధ్యమని అన్నారు. ప్రపంచంలో చాలా దేశాల వెనుకబాటు తనానికి కారణం నిరక్షరాస్యత అని భావించి %ఖచీజుూజూ% అక్షరాస్యతా దినోత్సవాన్ని ప్రపంచమంతటా ఒక ప్రత్యేకమైన నినాదంతో నిర్వహిస్తుందని తెలిపారు. ఈ సంవత్సరపు నినాదం డిజిటల్ యుగంలో అక్షరాస్యతను ప్రోత్సహించడమని, దీని ప్రధాన ఉద్దేశ్యం విద్య ప్రాథమిక హక్కుగా, వ్యక్తిగత, సామాజిక అభివృద్ధిలో కీలక భాగమే అని తెలియజేయడం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మెర్సి, అధ్యాపకులు శోభ, అంజలి, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శివరామకృష్ణ, అమ్మయ్య చౌదరి, పాలం శ్రీను, విష్ణు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# హఫీజ్ పేట్ డివిజన్ లో సమస్యలను పరిష్కరించాలని....

## డీసీకి బోయిన మహేష్ యాదవ్ వినతి



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి నియోజకవర్గం హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని వివిధ సమస్యలపై చందానగర్ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ కి బీజేపీ నాయకులు, కాలనీ వాసులతో కలిసి బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యుడు బోయిన మహేష్ యాదవ్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హఫీజ్ పేట్ డివిజన్ మొత్తం సమస్యల మయంగా మారిందని అన్నారు. ఎన్ని సార్లు అధికారులకు వినతి పత్రాలు ఇచ్చిన అధికారులు వచ్చి చూసి పోవడం తప్ప ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా సమస్యలు అలాగే ఉన్నాయని అన్నారు. శానిటేషన్ చాలా అధ్వాన్నంగా ఉందని, హఫీజ్ పేట్ లోని శ్మశానవాటిక స్థాపన జరిగి ఇప్పటికి రెండు సంవత్సరాలు పూర్తయిన కనీసం ఇప్పటి వరకు కూడా కొంత పనులు కూడా పూర్తి చేయలేకపోవడం సిగ్గు చేటని అన్నారు.డివిజన్ పరిధిలో వర్షాలు కురిస్తే ఇప్పటికి కొన్ని ప్రాంతాలు నీటిమయం అవుతున్నాయని. ఆ ప్రాంతాల్లో అధికారులు, నాయకులు సమస్యలు ఉన్నప్పుడు చూసి పోవడం తప్ప ఇప్పటివరకు ఎటువంటి సమస్యలను పరిష్కరించాలేక పోవడం ఇటు అధికారులకు అటు ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోవడాన్ని నిరూపిస్తుందని అన్నారు. మదీనాగూడలో ప్రతి సంవత్సరం మహిళలు బతుకమ్మ సమయంలో నిమజ్జన సమస్యను ఎదుర్కొంటున్నారని, మదీనాగూడ పరిధిలో అనేక చెరువులు ఉన్నా ఎక్కడ కూడా నిమజ్జనం కొలను లేదని, అధికారులు ఈ సమస్యపై స్పందించి బతుకమ్మలను వేయటానికి ఈల్ల చెరువులో కొలను నిర్మించాలని అన్నారు. ఈ సమస్యలను అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని లేని పక్షంలో ప్రజా ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పవన్ , సురేష్ కురుమ, శివ ముదిరాజ్, దేవేందర్ దాస్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి నంబర్లు కేటాయించాలని డీసీకి రఘునాథ్ రెడ్డి వినతి



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** చందానగర్ డివిజన్ భవానీపురం వీకర్ సెక్షన్ కాలనీలో పేద ప్రజల ఇండ్లకు నంబర్లు కేటాయించాలని, చందానగర్ డివిజన్ పరిధిలో కొత్తగా బతుకమ్మ కుంటలను ఏర్పాటు చేయాలని చందానగర్ డిప్యూటీ కమిషనర్ కు చందానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రఘునాథ్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. చందానగర్ డివిజన్‌లోని భవానీపురం వీకర్ సెక్షన్ కాలనీలో నివసిస్తున్న నిరుపేదల ఇళ్లకు నంబర్లను కేటాయించాలని, రానున్న దసరా పండుగను దృష్టిలో ఉంచుకుని బతుకమ్మ కుంటలకు మరమ్మతులు చేపట్టాలని చందానగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రఘునాథ్ రెడ్డి చందానగర్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ శశికళకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ భవానీపురం వీకర్ సెక్షన్ కాలనీలో దశాబ్దాలుగా సుమారు అరవై గజాల స్థలంలో పేద ప్రజలు నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్నారని, వారి ఇళ్లకు నంబర్లు లేకపోవడంతో అనేక ప్రభుత్వ పథకాలకు దూరమవుతున్నారని తెలిపారు. తక్షణమే వారి ఇళ్లకు నంబర్లు కేటాయించాలని కోరారు. అదే విధంగా దసరా పండుగ సందర్భంగా బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా జరుగుతాయి కాబట్టి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా డివిజన్ పరిధిలోని బతుకమ్మ కుంటలకు వెంటనే మరమ్మతులు చేయించాలని డిప్యూటీ కమిషనర్‌ను కోరారు. పలు కాలనీల్లో బతుకమ్మ కుంటలు లేవని, కొత్తగా బతుకమ్మ కుంటలు ఏర్పాటు చేయాలన్నారు.

# గోదావరి జలాలను విడుదల చేసిన ఎమ్మెల్యే

**సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి ( నమస్తే హైదరాబాద్ ప్రతినిది):** జనగామ జిల్లా కొడకండ్ల మండలం బయ్యన వాగు రిజర్వాయర్ రెండవ దశ దగ్గర శ్రీరామ్ సాగర్ కాలువల ధ్వారా గోదావరి సాగు నీటి విడుదల కార్యక్రమానికి నీటి పారుదలశాఖ అధికారులతో కలసి ముఖ్యఅతిథిగా విచ్చేసి నీటిని విడుదల చేసిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు

ఈసందర్బంగా మాట్లాడుతు తుంగతుర్తి నియోజకవర్గంలో 94 వేల ఎకరాలకు నీళ్లు అందుతాయాన్ని ఈ సందర్భంగా తెలియజేశారు. ఎంతోకాలంగా రైతులు తమ పంట పొలాలను సాగు చేసుకోవాలనే ఎదురు చూస్తుండడంతో తాను ముఖ్యమంత్రితో మాట్లాడి తుంగతుర్తి నియోజక వర్గానికి నీటిని విడుదల చేయడానికి కృషి చేస్తూ ఈరోజు నీటిని విడుదల చేశానని చెప్పారు శ్రీరామ్ సాగర్ నీటి విడుదలతో తుంగతుర్తి నియోజకవర్గం లోని తిరుమలగిరి తుంగతుర్తి నాగారం జాజిరెడ్డిగూడెం నూతనకల్ మండలాలకు సాగునీటితోపాటు చెరువులు కుంటలు నింపడానికి ఎంతో ఉపయోగపడుతుంది అని చెప్పారు చెరువుకుంట నిండడంతో భూగర్భ జలాలు పెరిగి రైతన్నలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై నరేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ దరావత్ జమ్మి లాల్



జిల్లా నాయకులు సుంకర జనార్ధన్ తుంగతుర్తి మీడియా ఇన్చార్జి కందుకూరు లక్ష్మయ్య బత్తుల శ్రీనివాస్ తో పాటు వివిధ మండలాల పార్టీ నాయకుడు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తిరుమలగిరి మున్సిపల్ లో ప్రజలకు మౌలిక వసతులు కల్పించాలి




**సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** తిరుమలగిరి మున్సిపల్ పరిధిలో మౌలిక వసతులు కల్పించాలి అర్హత కలిగిన వారికి పెన్షన్లు మంజూరు చేయాలి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు డిమాండ్ తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో మౌలిక వసతులు లేక డ్రైనేజీ వ్యవస్థ అస్త వ్యవస్థగా ఉండటం వలన ప్రజలు అంటువ్యాధుల పాలవుతున్నారని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్న కొత్తగా వృద్ధాప్య వితంతు పెన్షన్లు ఒక్కటి కూడా ఇవ్వలేదని తీవ్రంగా విమర్శించారు. సోమవారం స్థానిక సమస్యలు పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో తిరుమలగిరి మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించగా ధర్నాను ఉద్దేశించి కొలిశెట్టి యాదగిరిరావు మాట్లాడుతూ సుందరయ్య కాలనీ మాలిపురం లాంటి శివారు ప్రాంతాలు సిసి రోడ్లు మురికి కాలువలు లేక మురుగునీరు రోడ్డుపై నిలిచిపోయి దోమలకు ఈగలకు నిలయంగా మారినాయని కనీసం మున్సిపల్ వార్డులలో దోమల మందు పిచికారి చేయడం లేదని పేర్కొన్నారు. వారానికి ఒక్కసారి అయినా దోమల మందు బ్లీచింగ్ పౌడర్ చల్లాలని మురుగు కాలువలు నిర్మించి డ్రైనేజీ సక్రమంగా అమలు చేయాలని సిసి రోడ్లు వేయాలని, అర్హత కలిగిన వారికి వితంతు వృద్ధాప్య పెన్షన్, ఇందిరమ్మ ఇండ్లుమంజూరు చేయాలని, పరిశుభ్రమైన త్రాగునీరు ప్రతిరోజు ఇవ్వాలని కోతులు కుక్కల బెడదను నివారించాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం మున్సిపల్ కమిషనర్ కు మెమోరాండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గుమ్మడవెల్లి ఉప్పలయ్య, మండల కమిటీ సభ్యులు మిట్టపల్లి లక్ష్మి, కడియం లింగయ్య, చిత్తలూరు సోమయ్య, వనం సోమయ్య, నిర్మాల యాకయ్య, నగేష్, అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడుగా పసునూరు మోడల్ స్కూల్ ఉపాధ్యాయుడు కాటమల్ల సోమసుందర్



**నాగారం నమస్తే హైదరాబాద్: (సెప్టెంబర్ 8)** నాగారం మండల పరిధిలోని పసునూరులో గల తెలంగాణ మోడల్ స్కూల్ ఉపాధ్యాయుడు కాటమల్ల సోమసుందర్ పిజిటి తెలుగు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడుగా ఎంపిక అయ్యారని పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ బల్గూరి చంద్రబాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఉపాధ్యాయుని గురించి మాట్లాడుతూ నియమ నిబద్ధతతో ఉంటూ విద్యార్థులను చక్కగా తీర్చిదిద్దుతూ సేవా దృక్పథంతో పాఠశాల అభివృద్ధికి తోడ్పడినారు అని అన్నారు. ఈ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు 09/09/2025 మంగళవారం నాడు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సూర్యాపేట సమీకృత కలెక్టర్ కార్యాలయంలో అందుకోనున్నారని తెలిపారు, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు కాటమల్ల సోమసుందర్ మాట్లాడుతూ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక కావడం ఎంతో సంతోషంగా ఉంది అన్నారు. ఈ అవార్డు నా యొక్క విధి నిర్వహణలో ఇంకా ఎక్కువ బాధ్యత పెంచింది అన్నారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు కాటమల్ల సోమసుందర్ ని పాఠశాల ప్రిన్సిపల్ బల్గూరి చంద్రబాబు, ఉపాధ్యాయులు అభినందించారు.

# సాంస్కృతిక సారథి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా పాలకుర్తి శ్రీకాంత్ ఎన్నిక



**సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** తెలంగాణ సాంస్కృతిక సారథి ఉద్యోగుల సంఘం సూర్యాపేట జిల్లా కార్యవర్గ ఎన్నిక సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ ఎన్నికల్లో తిరుమలగిరి మండలం గుండెపురి గ్రామానికి చెందిన సాంస్కృతిక సారథి గాయకుడు పాలకుర్తి శ్రీకాంత్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు పాలకుర్తి శ్రీకాంత్ మాట్లాడుతూ జిల్లాలోని సాంస్కృతిక సారథి కళాకారుల సమస్యల పరిష్కారం కోసం సంఘం కృషి చేస్తుందని, రాష్ట్రస్థాయిలో హక్కుల సాధన కోసం మా జిల్లా కమిటీ ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతుందని, కళాకారుల కష్టసుఖాల్లో తోడుగా నిలిచి, వారికి అండగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శిగా పల్లెల రాములు, ఉపాధ్యక్షులుగా ఒంటెపాక ప్రియాంక, సహాయ కార్యదర్శి. గడ్డం ఉదయ్, కోశాధికారి పాక ఉపేందర్, గౌరవ సలహాదారులు, మాగి శంకర్, ఈర్ల సైదులు టీం లీడర్స్, కాటి నాగరాజు, పల్లెల లక్ష్మణ్, గంట బిక్షపతి, ఈర్ల సైదులు, వేముల శ్రావణ్, మేడిపల్లి వేణు, చల్లా లక్ష్మి, మద్దిరాల మంజుల, కుందమల్ల నాగలక్ష్మి, మేడి ఇంద్రజ, మేడి ప్రియదర్శిని, నెమ్మాది స్రవంతి, ములకలపల్లి మల్లమ్మ, సిరి పంగి రాధ, పోతరాజు శిరీష పాల్గొన్నారు.

# మాల మహానాడు నాయకులను ముందస్తు అరెస్ట్ చేసిన పోలీసులు




**సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణతో మాలలకు తీవ్ర అన్యాయం చేసింది జీవో 99 రద్దు చేయాలి రోస్టర్ విధానంలో 22 నుంచి 16కు తగ్గించాలని తుంగతుర్తి నియోజకవర్గంలో తిరుమలగిరి మున్సిపాలిటీలో ఎమ్మెల్యే క్యాంపస్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమం చేపడితే ముందస్తు అరెస్ట్ చేయడం సరైనది కాదు అని సూర్యాపేట జిల్లా కో కన్వీనర్ గంట యాకూబ్ సోమవారం నాడు తిరుమలగిరి పోలీస్ స్టేషన్లో మాట్లాడారు,

తుంగతుర్తి నియోజకవర్గ కన్వీనర్ చింతపల్లి శేఖర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి నియోజకవర్గంలో మాలలకు జరిగిన అన్యాయాన్ని విప్పి చెప్పడానికి మేము చేస్తున్న ప్రయత్నాన్ని అడ్డుకోవడం ప్రభుత్వాన్ని సరైన నిర్ణయం కాదు రాబోయే కాలంలో ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో, తిరుమలగిరి మాల మహానాడు మండలాధ్యక్షుడు గంట సందీప్, ఉపాధ్యక్షులు పెరుమళ్ళ జానీ, మద్దెల ప్రభుదాస్, బాబు,లారెన్స్, రవి, పవన్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు


# మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన వేలేరు మండల మాజీ ఉపసర్పంచ్ దంపతులు



**వేలేరు (నమస్తే హైదరాబాద్) :**వేలేరు గ్రామానికి చెందిన మోతే రాజు కుమారుడు మోతే హర్ష మృతి చెందగా విషయం తెలుసుకున్న వేలేరు మండల మాజీ ఉప సర్పంచ్ సద్దాం హుస్సేన్ భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు .

ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ బైరి అనిల్, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అక్కల ప్రశాంత్, యువజన నాయకులు, కురుసపెల్లి అజయ్, శివ ప్రసాద్, కృప సాగర్, దిలీప్, నాయకులు కూరపాటి శ్రీకాంత్, సలీం మాలిక్, కార్తీక్, రాకేష్, గ్రామ పెద్దలు కుల సంఘ పెద్దలు తదితరులు ఈ పరామర్శలో పాల్గొనడం జరిగింది

# విధులలో నిర్లక్ష్యం ఉంటే కఠిన చర్యలు!



**నమస్తే హైదరాబాద్** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ఐసిడిఎస్ ద్వారా గర్భవంతులు, బాలింతలు, చిన్నారులకు సకాలంలో పౌష్టికహారమును అందే విధంగా చర్యలను చేపడుతున్నామని ఐసిడిఎస్ సిడిపిఓ ఉష అన్నారు. ఈ సందర్భంగా ఆమెను కలిసిన క్రైమ్ కౌంటర్ ప్రతినిధితో సూపర్వైజర్లతో తరుచూ సమీక్ష సమావేశాలను నిర్వహించి సక్రమ%శీ%గా అంగన్వాడి కేంద్రాలను నిర్వహిస్తామని చెప్పారు. అంగన్వాడి కేంద్రాలను ప్రణాళిక ప్రకారం పరిశీలించి సక్రమంగా పనిచేసే విధంగా ప్రణాళికలను రూపొందించా మని ఆమె స్పష్టం చేశారు. మరికొందరు అంగన్వాడి కార్యకర్తలు సమయ పాలన ను పాటించడం లేదని,

5 లో

## మోతే హర్ష కి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే రాజయ్య



**నమస్తే హైదరాబాద్ సెప్టెంబర్ 8( వేలేరు):**వేలేరు మండల కేంద్రంలో బీటెక్ విద్యార్థి మోతే హర్ష ప్రమాదవశాత్తు మరణించగా తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి వర్యులు స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య వారి స్వగృహానికి వెళ్లి వారి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు

ఈ కార్యక్రమంలో అందుబాటులో ఉన్న మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ ప్రతినిధులు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

## పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నీ కలిసిన బాలవికాసా ఎక్సిక్యూటివ్ డైరెక్టర్ శౌరి రెడ్డి



**కాజీపేట్ సెప్టెంబర్ 8 నమస్తే హైదరాబాద్** పాలకుర్తి నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో తాగునీటి సమస్యలు ఎదురవుతున్న నేపథ్యంలో, గ్రామస్థుల ఆరోగ్య రక్షణకు వాటర్ ప్లాంట్స్‌ను మంజూరు చేయాల్సిన అవసరం ఉందని కోరారు.ఎమ్మెల్యే అభ్యర్థనను గమనించిన ఎక్సిక్యూటివ్ డైరెక్టర్ శౌరి రెడ్డి సానుకూలంగా స్పందించి అత్యంత త్వరలోనే పాలకుర్తి నియోజకవర్గంలోని గ్రామాలకు వాటర్ ప్లాంట్స్ మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు..

ఈ సమావేశంలో పాలకుర్తి ప్రజల అవసరాలు, అభివృద్ధి దిశలో తీసుకోవాల్సిన చర్యలు, గ్రామాల్లో తాగునీటి కొరత నివారణ వంటి అంశాలపై సవివరంగా చర్చ జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి , ప్రజల కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తున్నామని, ప్రతి గ్రామంలో శుద్ధి చేసిన తాగునీరు అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు..

## ముసాయిదా ఓటర్ లిస్ట్ పై సమీక్ష సమావేశం



**నాగారం నమస్తే హైదరాబాద్: (సెప్టెంబర్ 8)** ఎంపీటీసీ ముసాయిదా ఓటర్ లిస్ట్ పై అభ్యంతరాలు ఉంటే తెలియజేయగలరని కోరుతూ సోమవారం నాగారం మండల కేంద్రంలోనీ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కే మారయ్య వివిధ పార్టీల నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాలలో ప్రతి ఒక్కరు తమ ఓటును చెక్ చేసుకోవాలని సూచించారు. ఓటర్ లిస్టులో ఏమైనా తప్పిదాలు ఉన్నా చనిపోయిన వారి పేర్లు తొలగించకుండా ఉన్న అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. గ్రామాల్లో నాయకులు పార్టీలకు అతీతంగా ముసాయిదా ఓటర్ లిస్ట్ సవరణకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ మేకల శిల్పారెడ్డికి మరోసారి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా అవకాశం కల్పించిన బిజెపి పార్టీ



**ఉప్పల్, సెప్టెంబర్ 8 ( నమస్తే హైదరాబాద్):** తెలంగాణ బీజేపీ రాష్ట్ర కమిటీని తాజాగా ప్రకటించారు. ఈ మేరకు రాష్ట్ర కమిటీని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు వెల్లడించారు. 22 మందితో కూడిన రాష్ట్ర కమిటీని ఏర్పాటు చేశారు. ఇందులో ఏడు మోర్చాలకు రాష్ట్ర అధ్యక్షులు ప్రకటన చేశారు. మహిళా మోర్చా అధ్యక్షురాలుగా ఉప్పల్ ప్రాంతానికి చెందిన డాక్టర్ మేకల శిల్పారెడ్డి కొనసాగిస్తున్నారు. నూతన అధ్యక్షురాలిగా మరోసారి నియమితులైన శిల్పారెడ్డి మాట్లాడుతూ అధిష్టానం తనపై నమ్మకం ఉంచి మరోసారి అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు, తనను మరోసారి కొనసాగాలని సిఫార్సు చేసిన ఢిల్లీ అగ్ర నేతలకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ నిర్ణయించే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అవసరమైన కార్యక్రమాలు చేపడతామని ఆమె వెల్లడించారు. అధిష్టానం వర్గం ఇంతవరకు తానకు అప్పగించిన అన్ని పనులను కార్యక్రమాలను విజయవంతం చేసినట్లు ఆమె తెలిపారు. పార్టీలో పని చేసే వారికి గుర్తింపు లభిస్తుందదండానికి తన నియమా నియామకమే ఒక ఉదాహరణని ఆమె పేర్కొన్నారు.

# నిరక్షరాస్యులకు విద్య నేర్పడం కోసమే ఉల్లాస్ పథకం



**సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** తిరుమలగిరి మండల కేంద్రంలో నిరక్షరాస్యులైనహెూ వయోజన మహిళలను పురుషులను అక్షరాస్యులుగా మార్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రత్యేకంగా ఉల్లాస్ (అండర్ స్టాండింగ్ లైఫ్ లాంగ్ లర్నింగ్ ఫర్ అన్ ఇన్ సొసైటీ ) పథకాన్ని అమల్లోకి తెచ్చిందని మండల విద్యాధికారి శాంతయ్య అన్నారు. సోమవారం తిరుమలగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉల్లాస్ కార్యక్రమంలో మాట్లాడారు.సామాజిక సాధికారతలో భాగంగా ఉల్లాస్ కార్యక్రమం ద్వారా చదువు రాని వారందరికీ చదవడం రాయడం నేర్పించడమే ఉల్లాస్ పథకం ప్రధాన లక్ష్యం అన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థాయిలో పనిచేస్తున్న సంఘ బంధాలహెూ బుక్ కీపర్స్ కి, పాఠశాల ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. తిరుమలగిరి మండలంలోని గ్రామీణ ప్రాంతాలలో నిరక్షరాస్యుల సంఖ్య 1800 గుర్తించామన్నారు. వీరికి విద్యను బోధించడానికి 180 మంది ఉపాధ్యాయులను ఏర్పాటు చేశామన్నారు. అనంతరం అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి అధికారి లాజర్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు దామర శ్రీనివాస్, ఏపీఎం లక్ష్మి,హెూ ఆర్పీలు అశోక్ రెడ్డి, వాసవి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లిలో వినాయక నిమజ్జనానికి బండి రమేష్ కృషి



## కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గాదె శివ చౌదరి

**కూకట్పల్లి (నమస్తే హైదరాబాద్) :**కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఈ ఏడాది వినాయక చవితి ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలు వైభవంగా, విజయవంతంగా జరిగాయి. ఈ విజయవంతానికి టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి బండి రమేష్ చేసిన కృషి విశేషమని యువ నాయకుడు గాదె శివ చౌదరి అభిప్రాయపడ్డారు. ఈసారి కాంగ్రెస్ ప్రభుత్వం వినాయక మండపాలకు ఉచిత విద్యుత్ సరఫరా చేయడంతో పండుగకు కొత్త శోభ వచ్చిందని ఆయన పేర్కొన్నారు. నిమజ్జనానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సమగ్ర ఏర్పాట్లు జరగగా, భద్రతా బందోబస్తును పటిష్టంగా అమలు చేసినట్టు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికార యంత్రాంగం నిబద్ధతతో పనిచేయడం గమనార్హమని శివ చౌదరి అన్నారు.

ఇక బోనాల పండుగతో పాటు వినాయక నిమజ్జన ఏర్పాట్లను కూడా బండి రమేష్ వ్యక్తిగతంగా పర్యవేక్షించారని ఆయన వివరించారు. ప్రజలతో మమేకమై పండుగ వాతావరణం ఐక్యతతో, ఆనందభరితంగా కొనసాగేలాగా కృషి చేశారని చెప్పారు.

వచ్చే ఏడాది నుంచి వినాయక మండపాల వద్ద ప్రత్యేక ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పే దిశగా చర్యలు తీసుకుంటామని, గణేశుని తొమ్మిది రోజులపాటు నిష్ఠతో పూజించేలా ప్రత్యేక కార్యక్రమాలను రూపొందిస్తున్నామని శివ చౌదరి తెలిపారు. ఈ విధంగా ఆధ్యాత్మికతతో కూడిన పూజల ద్వారా ఉత్సవాల వైభవం మరింత పెరుగుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

ఉచిత విద్యుత్ సరఫరా, పటిష్ట భద్రతా ఏర్పాట్లు, బండి రమేష్ పర్యవేక్షణతో కూకట్‌పల్లిలో వినాయక నిమజ్జనం ఘనంగా, విజయవంతంగా పూర్తయిందని శివ చౌదరి స్పష్టం చేశారు.

# కార్మిక శాఖ మంత్రిని కలిసిన కార్మిక సంఘం నాయకులు..

**కాజిపేట్ సెప్టెంబర్ 8 నమస్తే హైదరాబాద్** భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దరిపెల్లి చంద్రమన్న నాయకత్వంలో కార్మికుల సమస్యలపై పరిష్కార రిత్యా కొన్ని సమస్యలు పరిష్కరించిన విషయాలను ఇంకా కొన్ని సమస్యలు పరిష్కరించలేదని ఇట్టి విషయమై రాష్ట్ర కమిటీ సభ్యులు సోమవారం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ని హైదరాబాద్ నందు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపి వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, శ్రమ శక్తి అవార్డు గ్రహీత బస్కే దశరథం మాట్లాడుతూ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న భీమాను పెంచినందుకు గాను, మరికొన్ని సమస్యల పరిష్కారం కొరకు హైదరాబాదు నందు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపి పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందన్నారు, కార్మికుల కుటుంబంలో పెండ్లి కానుక గతంలో 30 వేల రూపాయలు ఇస్తున్నారు అట్టి రూపాయలను ఒక లక్ష రూపాయలకు పెంచలని, 50 సంవత్సరాలు నిండిన కార్మికులకు ఐదు వేల రూపాయల పెన్షన్ సౌకర్యం కల్పించాలని, ఈఎస్ఐ సౌకర్యం, జిల్లాకు ఒక ఈఎస్ఐ హాస్పిటల్ కల్పించి కార్మికులకు సేవలు అందించాలని, 96 చట్టం ప్రకారం కార్మికులకు లేబర్ బోర్డు నుండి పది లక్షల రూపాయల వరకు లోను ఇచ్చి వారి కుటుంబాలకు జీవనోపాధి కల్పించాలని, గ్రామాలలో ఉన్న భవన నిర్మాణ కార్మికులకు ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో గ్రామాలలో ఉన్న మేస్త్రీలకు అట్టి పనులు అప్పజెప్పాలన్నారు,అనంతరం సంఘం సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, భవన నిర్మాణ రంగాల రాష్ట్ర అధ్యక్షులు దరిపెల్లి చంద్రమన్న చిత్రపటాలకు గన్ పార్కు నందు పాలాభిషేకం చేయడం జరిగిందన్నారు, ఈ కార్యక్రమంలో బండారు గంగాధర్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శలిమల రాములు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిన్నారపూ మహేందర్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి నల్ల స్వామి, రాష్ట్ర కార్యదర్శి కేశవులు, హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఎండి సాధిక్ తదితరులు పాల్గొన్నారు..



# రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం..

## కార్మికుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు.



**కాజీపేట సెప్టెంబర్ 8 నమస్తే హైదరాబాద్** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు అండగా నిలిచి భీమా మొత్తాన్ని పెంచినందుకు గాను భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దరిపెల్లి చంద్రమన్న పిలుపుమేరకు కాజీపేట డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కాజీపేట స్వామి వివేకానంద గృహ నిర్మాణ కార్మిక సంఘం కార్మికులు అందరూ కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి చిత్రపటాలకు కాజీపేట చౌరస్తా నదు సోమవారం పాలాభిషేకం నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్మికులకు అండగా నిలిచి సాధారణ మరణానికి ఒక లక్ష నుండి రెండు లక్షల వరకు, ప్రమాదవశాత్తు మరణించిన కార్మికులకు ఆరు లక్షల నుండి పది లక్షల వరకు పెంచినందుకు కార్మికుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తు పాలాభిషేకం నిర్వహించడం జరిగిందన్నారు, అలాగే కార్మికుల మరికొన్ని సమస్యలు అయిన కార్మికుల కుటుంబంలో ఇద్దరు ఆడపిల్లలకు వారి పెండ్లి రీత్యా,ప్రసవించిన 30000 లను లక్ష రూపాయల పెచాలని, 50 సంవత్సరాలు నిండిన కార్మికులకు 5000 పెన్షన్స్, ఈఎస్ఐ సౌకర్యము, లేబర్ కార్డు కార్మికుని జీవితకాలము ఉపయోగపడే విధంగా ఉండాలని గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరులో స్థానిక మేస్త్రీలకే ఇండ్లు కట్టుటకు అవకాశం కల్పించాలని, ఇల్లు లేని కార్మికులకు నిర్మాణం చేయించి ఇవ్వాలనీ, సెంట్రింగ్ పని చేస్తున్న కార్మికులకు 10 లక్షల రూపాయలు ఇచ్చి వారికి బతుకుదెరువు చూపాలని, గత ప్రభుత్వంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి ఒక కార్మికునికి మోటార్ సైకిల్ పంపిణీ చేస్తానని చెప్పి మోసం చేసిందని, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వము కార్మికులకు మోటార్ సైకిల్ ఇవ్వాలన్నారు, ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద గృహ నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు కుంచం ఐలయ్య, ప్రధాన కార్యదర్శి అశోక్ , గండు సత్యం, గడ్డం రాజు, తాళ్ల వీరస్వామి, మంద బాబు, రమణ, కుంచాల శ్రీను, భరత్, గుండె ప్రభాకర్ , స్వామి, భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం కార్మికులు పాల్గొన్నారు..

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి



**నమస్తే హైదరాబాద్ :** రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని ఈరోజు పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి హైదరాబాద్ లోని వారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాలకుర్తి నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధి, రహదారులు, గృహ నిర్మాణ పథకాలు, భూసంబంధిత సమస్యలు, మరియు ప్రజలకు అవసరమైన ప్రభుత్వ పథకాలను వేగంగా అమలు చేయాలన్న అంశాలపై చర్చించారు. నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ సహకారం అత్యంత అవసరమని వారు పేర్కొన్నారు.ఎమ్మెల్యే అభ్యర్థనను మంత్రి శ్రీనివాస్ రెడ్డి , సానుకూలంగా పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉందని, కావలసిన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రజల అవసరాలను తీర్చడంలో అన్ని విధాలా ముందుకు వస్తామని తెలిపారు..ఈ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు, భూముల సమస్యలు, గృహ పథకాల కేటాయింపులు, గ్రామాల ప్రగతి తదితర అంశాలపై ఇద్దరు నేతలు విస్తృతంగా చర్చించారు.

# పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్, సెప్టెంబర్ 8 ( నమస్తే హైదరాబాద్):** తెలంగాణ పీసీసీ చీఫ్‌గా మహేష్‌కుమార్‌గౌడ్ బాధ్యతలు చేపట్టి ఏడాది అయింది. ఈ సందర్భంగా ఉప్పల్, మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్‌చార్జ్‌లు మందుముల పరమేశ్వర్‌రెడ్డి, వజ్రేష్‌యాదవ్ ,మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్స రెడ్డి బూపతి రెడ్డి లు మర్యాద పూర్వంగా మహేష్‌కుమార్‌గౌడ్‌ను కలిశారు.
ఈ సందర్భంగా మహేష్‌కుమార్‌గౌడ్‌కు పరమేశ్వర్‌రెడ్డి, వజ్రేష్‌యాదవ్ ,బూపతి రెడ్డి లు పుష్పగుజ్జాలను అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మహేష్ కుమార్ గౌడ్ సమర్ధవంతంగా సంవత్సరం పాటు తన బాధ్యతను నిర్వర్తిస్తూ అన్ని వర్గాల నాయకులకు సరియైన న్యాయం చేస్తున్నారని పేర్కొన్నారు. అధిష్టానం అగ్రనేతల మన్ననలు పొంది రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల్ని ప్రజలకు చేరువైన నాయకుల్ని కూడగడుతున్న మహేష్ కుమార్ గౌడ్ అభినందనీయుడన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని పరమేశ్వర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రేమ్ సదన్ వృధాశ్రమంలో నిత్యవసర సరుకులు అందజేత




**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్)** కొడకండ్ల మండల కేంద్రంలోని రామవరం గ్రామానికి చెందిన మందుల ప్రశాంత్ గత పది నెలల క్రితం బైక్ యాక్సిడెంట్ లో మృతి చెందాడు. అతనితోపాటు చదువుకున్న ప్రాణ స్నేహితులు సోమవారం మందుల ప్రశాంత్ పుట్టినరోజు సందర్భంగా. ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో. దేవరుప్పుల మండలం సీతారాంపురం గ్రామంలోని ప్రేమ్ సదన్ వృధాశ్రమ%శీ%లో అనాధలకు 50 కేజీల బియ్యం మూడు కేజీల చికెన్ నిత్యవసర సరుకులు ఆశ్రమానికి అందించడం జరిగింది. అందించిన వారిలో గణేష్, అరవింద్,సంతోష్, సిద్ధార్థ్,బన్నీ, నరేందర్,అరవింద్, తదితరులు, పాల్గొన్నారు,

# దివంగత మహానటుడు అల్లు రామలింగయ్య సతీమణి అల్లు కనకత్తమ్మ దశదినకర్మలో పాల్గొని అల్లు అర్జున్ ను పరామర్శించిన గడ్డం రవికుమార్





**హైదరాబాద్, సెప్టెంబర్ 8 ( నమస్తే హైదరాబాద్):** జూబ్లీహిల్స్ జెఆర్ సి లో జరిగిన ప్రముఖ సినీ నిర్మాత అల్లు అరవింద్ మాతృమూర్తి, దివంగత మహానటుడు పద్మశ్రీ అల్లు రామలింగయ్య సతీమణి అల్లు కనకరత్నమ్మ దశదినకర్మలో పాల్గొని, వారి చిత్రపటానికి నివాళులు అర్పించి, అల్లు అరవింద్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ను తెలంగాణ రాష్ట్ర యువ కాపు నాడు అధ్యక్షుడు, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గడ్డం రవి కుమార్ పాల్గొని ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ను పరామర్శించి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా గడ్డం రవికుమార్ మాట్లాడుతూ అల్లు కనకరత్నమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ఆమె కుటుంబానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అమ్మడాపురం రాజు గౌడ్ అల్లు అర్జున్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని అల్లు కనక రత్నమ్మకు ఘనంగా నివాళులర్పించారు.

# మల్లారెడ్డి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన కందుల నవీన్ కుమార్



**పోచారం సెప్టెంబర్ 8 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని వెంకటపురం గ్రామ బిఆర్ఎస్ ప్రెసిడెంట్ కందుల నవీన్ కుమార్ మల్లారెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేయించి కేక్ తినిపించడం జరిగింది. నవీన్ కుమార్ మాట్లాడుతూ మల్లారెడ్డి ఇట్లాంటి పుట్టినరోజులు ఎన్నో చేసుకోవాలని, కాన ముందుండి మా అందరికీ దారి చూపాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నానని అని అన్నారు.

# సబ్ కలెక్టర్ ను కలిసిన నియోజవర్గ అభివృద్ధి మండల సభ్యులు



**నమస్తే హైదరాబాద్ :** నియోజకవర్గ అభివృద్ధి మండలి సభ్యులు, మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి. శివరాం నాయకత్వంలో సబ్ కలెక్టర్ హిమ వంశీని సోమవారం కలిశారు.
.నియోజకవర్గంలో అనేక గ్రామాలకు రాళ్ళపాడు ప్రాజెక్ట్ నుండి కలుషిత నీరు వస్తున్నదని , త్రాగడానికే కాకుండా కనీసం ఉపయోగించుకోవడానికి వీలుకాని స్థితిలో నీరు ఉన్నదని శివరాం ఆయనకు వివరించారు. డాక్టర్ దివి. శివ రామ్ మాట్లాడుతూ తాము అన్ని దశల్లో రాళ్లపాడు నుంచి తాగునీటి కోసం గ్రామాలకు సరఫరా అయ్యే నీటిని సేకరించి ఒంగోలు, హైదరాబాద్ లోని నీటి నాణ్యత లాబ్స్ లో తమ సొంత ఖర్చులతో నీటి పరీక్ష చేయించగా నీరు ప్రస్తుత స్థితిలో త్రాగేందుకు, కనీసం పశు వులకు ఉపయోగించడానికి యోగ్యంగా లేవని తేలింది అని ఆ ల్యాబ్ రిపోర్టులను ఆయనకు అందజేశారు. రాళ్లపాడు నీటిమట్టం అడుక్కు చేరుతున్నదని , సోమశిల ప్రాజెక్టు నుండి మనకు రావలసిన 150 టిఎంసి ల నీటిని రాళ్లపాడు కు తక్షణం చేర్చుకునేలా ఏర్పాట్లు జరగాలని సూచించారు. ఆర్డబ్ల్యూఎస్ శాఖ పనితీరు సరిగా లేదని, ఫిషరీస్ శాఖ పర్యవేక్షణ కొరవడిందని ఆ రెండుశాఖలు సమన్వయం తో రాళ్లపాడు సమస్యకు పరిష్కారం తేవాలని సూచించారు. ఈ సమస్యను , నీటి సరఫరా సమస్యను , టెస్ట్ రిపోర్ట్ లను స్థానిక శాసనసభ్యులు ఇంటూరి.నాగేశ్వరరావు దృష్టికి అభివృద్ధిమండలి తీసుకుని వెళుతుందని ఆయన సబ్ కలెక్టర్ కు వివరించారు.ఆయన స్పందిస్తూ ఆ రెండు శాఖలతో మాట్లాడతానని, మొదటిగా గ్రామాల్లో ఉన్న వాటర్ ట్యాంక్ లను పంచాయతీల ద్వారా క్లీన్ చేయిస్తానని, ఎక్కడైనా నీటి పైపులు దెబ్బతిని నీరు కలుషితం అవుతున్నదేమో పరిశీలించి తగిన ఏర్పాట్లు చేస్తానని, సోమశిల జలాశయం నుంచి నీటిని విడుదల చేయించే ప్రక్రియను స్థానిక శాసన సభ్యుల దృష్టికి,ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. డివిజన్ లోని ఎస్సీ ఎస్టీ బీసీ హాస్టల్ ను పరిశీలించి, వార్డెన్లు సరిగా పనిచేసేలా, అక్కడి హాజరు, చదువు, వసతి తదితర సదుపాయాలు పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని అభివృద్ధి మండలి ఉపాధ్యక్షులు పాలేటి .కోటేశ్వరరావు , కాకుమాని మాధవ రావు , సిపిఐ బూసి సురేష్ ,తోకల వెంకటేశ్వర్లు,కోరగా అందుకు ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో జి. ఇమ్మాన్యూల్ బీజేపీ, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఉపాధ్యాయుడు. విజయ్




**కాజిపేట్ సెప్టెంబర్ 8 నమస్తే హైదరాబాద్** తెలంగాణ ఆల్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురుపూజోత్సవం అనే కార్యక్రమంలో ప్రైవేట్ సంస్థల్లో కూడా తమదైన శైలిలో ఉత్తమ విద్యను బోధిస్తున్న ఉపాధ్యాయులకు అవార్డును ఇవ్వడం జరుగుతుంది ఈ సందర్భంగా డీజిల్ కాలనీ బ్రాంచ్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న విజయ్ కు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును ఇవ్వడం జరిగింది ఈ అవార్డును పశ్చిమ ఎమ్మెల్యే నాయని రాజేందర్ రెడ్డి గారు చేతులు మీదుగా అందుకోవడం జరిగింది ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ ఈ అవార్డు తన బాధ్యతను ఇంకా పెంచిందని తనవంతుగా విద్యార్థుల అభివృద్ధికి అహర్నిశలు కష్టపడతానని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో టిపి టి ఏ స్టేట్ ప్రెసిడెంట్ చందర్లాల్ నాయక్ చౌహాన్ వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్రెడ్డి కేయూ అసిస్టెంట్ ప్రొఫెసర్ తోటి అవార్డు అందుకున్న ఉపాధ్యాఈని ఉపాధ్యాయులు పెద్దలు పాల్గొన్నారు




# కొండా అనసూర్యమ్మ సేవలు మరువలేనివి-బత్తినేని హనుమంతరావు



**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మున్సిపల్ పరిధిలోని తమ్మర గ్రామానికి చెందిన కామ్రేడ్ కొండా అనసూర్యమ్మ ,కమ్యూనిస్టు పార్టీ కి చేసిన సేవలు మరువలేనివని కమ్యూనిస్టు పార్టీ మండల కార్యదర్శి బత్తినేని హనుమంతరావు గ్రామ శాఖ కార్యదర్శి మాతంగి ప్రసాద్ లు అన్నారు, అనసూర్యమ్మ నివాస గృహములో సోమవారం సమస్మరణ సభ నిర్వహించారు.
ఈ సభకు వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ అనసూర్యమ్మ కమ్యూనిస్టు పార్టీకి చేసిన సేవలు మరువలేనివని ఆమె మరణం తమ్మర గ్రామ శాఖకు తీరని లోటన్ని నాయకులు గుర్తు చేశారు గ్రామములో వారి కుటుంబం అంతా కమ్యూనిస్టు పార్టీ ఆశయాలకు కట్టుబడి పనిచేసే కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి కృషి చేశారని అన్నారు అనసూర్యమ్మ కూడా తుది శ్వాస వరకు పార్టీ ఆశయాలు కట్టుబడి జీవించారని గుర్తు చేశా రు ఈ కార్యక్రమంలో సిపిఐ తమ్మర గ్రామ శాఖ కార్యదర్శి మాతంగి ప్రసాద్, విశ్రాంతి ఉపాధ్యాయులు మాతంగి ప్రభాకర్ రావు, సిపిఐ నాయకులు పోతురాజు సత్యనారాయణ, గొట్టిముక్కల కోటి నారాయణ, తమ్మర గ్రామపంచాయతీ మాజీ వార్డు నెంబర్లు బంకా కరుణ, కొండా వెంకటరమణ, సయ్యద్ నాగుల మీరా, నిడిగొండ రామకృష్ణ, కుమారులు కొండా వెంకటేశ్వర్లు, యశోద, కొండా జాలయ్య, కొండా కోటేశ్వరరావు, వెంకటరమణ, చిన్నం రవితేజ, బంధువులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

---

అంగన్వాడి కేంద్రాలను నిర్వహణ భాధ్యతలను ఆయాలకు అప్పగించి కొందరు కార్యకర్తలు తమ సో%శీ%త పనులనుచూసుకుంటున్నారని ఆరోపణలు వస్తున్నాయని అన్నారు. అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేస్తూ విధులలో నిర్లక్ష్యం ఉన్నవారికి రెండు, మూడుసార్లు అశ్రద్ధ ఉండకూడదని , అలా కాకుండా నిర్లక్ష్యం ఉన్నవారికి మెమోలను జారీ చేస్తామని ఆమె హెచ్చరించారు.

## మహేంద్ర నగర్ కాలనీ నీటి సమస్యపై వినతి పత్రం సమర్పించిన కాలనీవాసులు, కమ్యూనిస్టు పార్టీ



**పోచారం సెప్టెంబర్ 8 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని మహేంద్ర నగర్ వికలాంగుల సకలాంగుల కాలనీలో మిషన్ భగీరథ నీరు పక్కన ఉన్న తమకు రావటం లేదని, మిషన్ భగీరథ నీళ్లు తమకు వచ్చేలా చూడాలని కమ్యూనిస్టు పార్టీ సభ్యులు, మహేంద్ర నగర్ కాలనీవాసులు పోచారం మున్సిపల్ కమిషనర్ నిత్యానంద్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. మున్సిపల్ కమిషనర్ నిత్యానంద్ ని వివరణ అడగగా నీటి సమస్యపై మా దృష్టికి వచ్చిందని, త్వరలో భగీరథ మిషన్ వారితో చర్చించి మహేంద్ర కాలనీకి నీరు వచ్చేలా చూస్తానని అని అన్నారు...

## నూతన మండల కమిటీ ఎన్నిక

**అధ్యక్ష కార్యదర్శులుగా బుర్ర సమ్మయ్య గౌడ్, మాచర్ల కుమారస్వామి గౌడ్.**





**హనుమకొండ సెప్టెంబర్ 8 నమస్తే హైదరాబాద్** తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం భీమదేవరపల్లి మండల కమిటీ ఎన్నిక నిర్వహించారు. సోమవారం మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర కమిటీ సభ్యులు వల్లాల గంగాధర్ గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు సారా వెంకటేష్ గౌడ్, మంద రమేష్ గౌడ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల గీతా కార్మికులు సొసైటీ అధ్యక్షులు మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా బుర్ర సమ్మయ్య గౌడ్, మండల ప్రధాన కార్యదర్శిగా మాచర్ల కుమారస్వామిగౌడ్, గౌరవ అధ్యక్షులుగా కృష్ణమూర్తి గౌడ్, గౌరవ సలహాదారులుగా తాళ్లపల్లి సదానందం గౌడ్, గుర్రపు రమేష్ గౌడ్, జానా సారయ్య గౌడ్, జానా రమేష్ గౌడ్ ఉపాధ్యక్షులుగా వంగ శ్రీనివాస్ గౌడ్, వల్లాల రాజమౌళి గౌడ్, కాసగోని రవి గౌడ్, బుర్ర సమ్మయ్య గౌడ్, సహాయ కార్యదర్శిగా గోపగాని సమన్ గౌడ్, కాసగోని రవీందర్ గౌడ్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు తాళ్లపల్లి మల్లయ్య గౌడ్ వివిధ గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు, గీతా కార్మికులు పాల్గొన్నారు.

## యూరియా కోసం రోడ్డెక్కిన రైతులు

చెన్నూరు, సెప్టెంబరు 8 చెన్నూర్‌లో యూరియా కోసం రైతులు రోడ్డెక్కారు. సోమవారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన దాదాపు 500 మంది రైతులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాం వద్దకు చేరుకుని యూరియా కోసం నిరీక్షించారు. యూరియా ఇస్తారనే సమాచారంతో రైతులు వ్యవసాయ పనులను వదిలి పెట్టి గోదాం వద్దకు చేరుకున్నారు. తీరా గోదాం వద్దకు వెళ్లాక యూరియా ఇవ్వడం లేదని అధికారులు చెప్పడంతో రైతులు రోడ్డెక్కారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఐబీ చౌరస్తా వద్దకు చేరుకున్న రైతులు రాస్తారోకో చేపట్టారు. ఇదే సమయంలో పట్టణంలోని ఓ ఎరువుల డీలర్‌కు వస్తున్న ఎరువుల లారీని అడ్డుకున్నారు. అక్కడే ఉన్న పోలీసులు రైతులతో మాట్లాడి నచ్చ జెప్పడంతో వారు ధర్నాను విరమించి వెళ్లిపోయారు. ఉదయం 5 గంటల నుంచే క్యూలైన్‌కోటపల్లి : మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద యూరియా పంపిణీ జరగడం తో రైతులు బారులు తీరారు. ఉదయం 5 గంటల నుంచే రైతులు క్యూలైన్‌లు కట్టారు. టోకెన్ సిస్టం ప్రకారం అధికారులు యూరియా పంపిణీకి శ్రీకారం చుట్టగా ఆధార్‌కా ర్డు, పట్టా పాస్‌బుక్ జిరాక్స్ ప్రతులను అధికారులకు అప్పగించారు. రైతులు అధిక సంఖ్యలో రావడం, సరిపడ యూరియా లేకపోవడం, మరో వైపు రైతులు ఆందోళనకు దిగడంతో పీఏసీఎస్ సిబ్బంది జమ చేసిన జిరాక్స్ ప్రతులను బయట పడేశారు. దీం తో రైతులు తమ జిరాక్స్ కాపీలను వెతుక్కున్నారు. నాలుగు లోడ్‌ల యూరియా అందుబాటులో ఉండగా వేల సంఖ్యలో రైతులు పంపిణీ కేంద్రానికి చేరుకోవడంతో ఓ దశలో గొడవలు చెలరేగాయి. దీంతో పోలీసు బందోబస్తు మధ్య వ్యవసాయ శాఖ ఏడీ చత్రునాయక్ కొద్ది సేపు యూరియా పంపిణీ చేశారు. క్యూలో నిల్చున్న సర్వాయిపేట గ్రామానికి చెందిన గుగులోత్ దేవులనాయక్ అనే రైతు మూర్ఛ(ఫిట్స్) వచ్చి కింద పడిపోవడంతో అక్కడున్న రైతులు స్థానిక ఆసుపత్రికి తరలించారు. కొంత మందికే ఒక్కో బస్తా యూరియా అందింది.లక్షెట్టిపేట : పట్టణంలోని జెండవెంకటాపూర్ సహకార సంఘం కార్యాలయం ముం దు యూరియా కోసం సోమవారం రైతులు ఆందోళన చేసారు. ప్రస్తుతం జెండ వెంకటాపూర్ సహకార సంఘానికి కేవలం 220యూరియా బస్తాలు రావడంతో ఇప్ప టికే సంబంధిత పట్టా పుస్తకం, ఆధార్‌కార్డు ఇచ్చిన రైతులు ఉండటంతో వాళ్లకు ఇవ్వ లేక ఇటు కొత్తగా వచ్చిన రైతులకు అందించలేకపోయారు. ఉన్న యూరియా మొత్తం రైతులకు అందజేసిన అధికారులు మిగిలిన రైతులకు మరోలోడ్ వచ్చిన తర్వాత ఇ స్తామని చెప్పడంతో రైతులు వెనుతిరిగి వెళ్లిపోయారు. దండేపల్లి : యూరియా కోసం రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గంటల తరబడి క్యూలైన్లలో నిలబడ్డా కొందరికి యూరియా దొరకకపోవడంతో నిరాశతో వెనుదిరిగి వెళ్లిపోతున్నారు. సోమవారం ఉదయం దండేపల్లి మండలంలోని పలు గ్రామా లకు చెందిన రైతులు దండేపల్లిలో నెల్కివెంకటాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం వద్దకు చేరుకున్నారు. కార్యాలయం తెరవకపోవడంతో క్యూ లైన్లలో ఉండలేక వారి వెంట తెచ్చుకున్న భూపత్రాలను వరుస క్రమం పెట్టారు.

# అన్నదాత పోరు పోస్టర్ విడుదల ఆవిష్కరణ



**నమస్తే హైదరాబాద్ :** ౖంతు పోరుబాట గోడ పత్రిక ఆవిష్కరణ తనకల్లు వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ మబ్బు అశోక్ వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో, కొండకమార్ల ముస్తఫా, బిఎస్ కలాం ,కడపల నరసింహారెడ్డి, శివరాం రెడ్డి, నందిగానిపల్లి రాజారెడ్డి, నందిగానిపల్లి రమణారెడ్డి, కడపలో మాధవరెడ్డి, సానే శంకర్ రెడ్డి, మండ్లిపల్లి మాధవరెడ్డి, అమీరు, మాజీ సర్పంచ్ శంకర, బిఎస్ నిజాం, లక్ష్మి రెడ్డి, రెడ్డి పీరా, కుమ్మేది విజయ్ కుమార్, డిష్ జగదీష్,తనకల్లు డీలర్ నరసింహులు, మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, ట్రాక్టర్ కుమార్, సాలెమ్మ, ప్రకాష్, హరి, భయ్యా రెడ్డి, బంద్రే వాండ్లపల్లివిశ్వనాథ్ రెడ్డి, ఉప్పు వాండ్లపల్లి విశ్వనాథ్ రెడ్డి, నరసింహారెడ్డి, శివశంకరరెడ్డి పోరెడ్డి హరినాథ్ రెడ్డి, బాబ్జాన్, నరేంద్రనాథ్, సూర్యనారాయణ, యశ్వంత్ రెడ్డి, పుల్లారెడ్డి, మండ్లిపల్లి మోహన, గొల్లవారిపల్లె రమణారెడ్డి, కొండకమర్ల తాహీర్, ఎంపీటీసీ రమణ, బండి సుబ్రహ్మణ్యం మరియు తనకల్లు మండల వైఎస్సార్సీపి కుటుంబ సభ్యులు సోదరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నా పేరు కె. శివ శంకర్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్‌కోదాడ టౌన్ పోలీస్ స్టేషన్

## తల్లిదండ్రులకు చేతులు జోడించి, నమస్కరించి చేసుకుంటున్న విన్నపం



**నమస్తే హైదరాబాద్ :** ఏమనగా క్రమశిక్షణకు మారుపేరుగా ఉండే పాఠశాలల్లో విద్యార్థుల హెయిర్ స్టైల్ పై, వారి నడవడికపై ఎన్నిసార్లు హెచ్చరించినా, వారిప్రవర్తనలో మార్పు రావడం లేదు. ఉపాధ్యాయులు చూస్తూ, ఏమిచేయలేని నిస్సహాయ స్థితిలో ఉంటున్నారు. తల్లిదండ్రులకు తమ పిల్లలపై శ్రద్ధ, నియంత్రణ లేకపోతే ఇలానే తయారవుతారు. క్రమశిక్షణ మాటలతో రాదు. కొద్దిపాటి దండన, భయభక్తులు ఉంటేనే వస్తుంది.పిల్లలకి బడిలో భయంలేదు.ఇంట్లో భయం లేదు.అందుచేతనే సమాజం ఈరోజు భయభ్రాంతులకి గురి అవుతున్నది.వాళ్ళే ఈ రోజుల్లో రౌడీలుగా తిరుగుతున్నారు.

అభం శుభం తెలియని వాళ్ళని పొట్టన పెట్టుకుంటున్నారు.

ఆ తర్వాత పోలీసు వారి చేతుల్లో పడి కోర్టులలో శిక్షలకి గురవుతున్నారు.

గురువుని గౌరవించని సమాజం వినాశకాలానికి గురవుతుంది.ఇది నిజం.

గురువంటే భయం లేదు మరియు గౌరవం లేదు. ఇక చదువు, సంస్కారం ఎట్లా వస్తుంది.

కొట్టొద్దు,తిట్టొద్దు, బడికి రానివాడ్ని ఎందుకు రావట్లేవు అని అడగొద్దు, చదవాలని, హొమ్ వర్క్ అని, కొట్టినా తిట్టినా టీచర్లదే తప్పు. 5వ తరగతి నుండే కటింగు స్టైలు, చినిగిన జీన్స్ గోడల మీద కూర్చోవడం. వెళ్ళే వారిని వచ్చే వారిని కామెంట్స్ చేయడం. అరేయ్ సార్ వస్తున్నారురా అని అంటే, వస్తే రానియ్ అనే పరిస్తితి. దరిద్రం ఏంటంటే, కొంతమంది తల్లి దండ్రులే మావాడు చదవకున్నా ఏమి కాదు, మావాడిని మాత్రం కొట్టవద్దు అంటున్నారు.

ఇంకొక విషయం ఏమిటంటే ఎవరు బాబు నీకు కటింగ్ చేయించినది అంటే మా నాన్న సార్ అంటున్నారు. పెన్ను ఉంటే పుస్తకం ఉండదు,పుస్తకం వుంటే పెన్ను వుండదు. కొనరు, తెచ్చుకోరు. భయం ఉండాలని రెండు దెబ్బలు వేద్దామంటే ఎటునుంచి పోయి ఎటువస్తాదో అని భయం. ఇవన్నీ చూస్తుంటే పిల్లల కంటే సార్లకే భయం ఎక్కువగా వుంది.

కొట్టకుండా, తిట్టకుండా, భయం లేకుండా చదువు వస్తుందా.భయం లేని కోడి బజారులో గుడ్డు పెట్టిందంట.అలానే ఉంది నేటి పిల్లల వ్యవహారం.

స్కూల్లో తప్పుచేసినా కొట్టకూడదు, తిట్ట కూడదు, కనీసం మందలించ కూడదు ప్రేమతో చెప్పాలట.

ఇదెలా సాధ్యమ్.

మరి సమాజం ఎందుకు అలా చేయదు? మొదటి తప్పేకదా అని ఊరుకుంటుందా.

మంచి నేర్పేవాళ్ళకి (స్కూల్లో) హక్కులుండవు. ప్రవర్తన మార్చుకో అని టీచర్ చిన్నప్పుడే కొడితే నేరం. వాడు పెద్దయ్యాక అదే తప్పు చేస్తే మరణం.

తల్లిదండ్రులకు నా మనవి. పిల్లల్లో మార్పు కేవలం ఉపాధ్యాయుల తోనే జరుగుతుంది. ఎక్కడో ఒకటో అరో ఒకరిద్దరు టీచర్లు చేసిన తప్పులకు, అందరి ఉపాధ్యాయులకు ఆపాదించవద్దు.90 శాతం టీచర్లు పిల్లలుబాగుండాలనే వ్యవహరిస్తారు.

ఇది యదార్థం.ఇకనైనా ప్రతీ చిన్న విషయానికి టీచర్లను నిందించవలదు. మేము చదువుకునే రోజుల్లో కొంతమంది టీచర్లు మమ్మల్ని కొట్టేవారు

అయినా ఏనాడు మా పేరెంట్స్ వచ్చి టీచర్లను నిలదీయలేదు. మా బాగు కోసమే అని అనుకునేవారు.ముందుగా తల్లి దండ్రులు టీచర్ అంటే గౌరవం, భయం ఉండేటట్లు పిల్లలకు మానసిక తర్ఫీదు ఇవ్వాలని మనవి.తల్లి తండ్రులు ఒక్కసారి మీ పిల్లల భవిషత్ పై ఆలోచించండి. పిల్లలు చెడిపోవడానికి స్నేహితులు, ఫోన్లు, మీడియా 60 % , కానీ 40% మాత్రం తల్లి దండ్రులే.పిల్లల్ని గారాబం శృతిమించితే మొత్తానికే నష్టం వస్తుంది.. పిల్లల పట్ల మనం పాటిస్తున్న అజ్ఞానం, మూఢ నమ్మకాలు, స్వార్థం, అతి ప్రేమ వారిని చాలా వరకు బద్ధకస్తుల్ని చేస్తూ వారిని నాశనం చేస్తున్నారు. ఇప్పటి తరం 70% పిల్లలు.తల్లిదండ్రులు కారు, బండి శుభ్రం మంటే తుడవరు.మంచి నీళ్ళు, పాలు, కిరాణా సరుకుల కోసం బయటికి వెళ్ళమంటే వెళ్లరు.లంచ్ బ్యాగ్ లు, స్కూల్ బ్యాగులు శుభ్రం చేసుకోరు.కనీసం ఇంటి దగ్గర చిన్న చిన్న పనులలో సహాయం చేయరు.రాత్రి 10 గంటలలోపు పడుకుని, ఉదయం 6 లేదా 7 గంటలలోపు నిద్ర లేవరు.గట్టిగా మాట్లాడితే ఎదురు తిరగబడి సమాధానం చెబుతారు. తిడితే వస్తువులను విసిరి కొడతారు. ఎప్పుడయినా దాచుకోమని డబ్బులు ఇస్తే మనకు తెలియకుండా ఐస్ క్రీమ్స్, కూల్ డ్రింక్స్ , నూడుల్స్, ఫ్రెండ్స్ కి పార్టీలు, ఫ్రెండ్స్ కోసం గిఫ్ట్ లు కొనుగోలు చేస్తున్నారు. మైనర్ పిల్లలకి బైక్లు ఇవ్వడం వారు ఆక్సిడెంట్లకు చేయడం కేసులలో ఇరుక్కోవడం ఆడపిల్లలు అయితే తిన్న కంచం కూడా కడగటం లేదు.ఇల్లు ఊడ్చమంటే కోపాలు వచ్చేస్తున్నాయి.

అతిథులు వస్తే కనీసం గ్లాసేడు మంచి నీళ్ళు ఇవ్వాలన్న ఆలోచనలేని అమ్మాయిలు కూడా ఉన్నారు.20 సంవత్సరాలు దాటినా చాలామంది ఆడపిల్లలకు వంట చేయడం రాదు.బట్టలు పద్ధతిగా ఉండాలంటే ఎక్కడలేని కోపం వీరికి. కల్చర్, ట్రెండ్, టెక్నాలజీ పేరిట వింత పోకడలు. వారిస్తే వెర్రి పనులు.

మనమే పిల్లలచేత అవన్నీ చేయించడం లేదు. పై వాటికి కారణం మనమే. ఎందుకంటే మనకు అహం,పరువు మరియు ప్రతిష్టలు అడ్డొస్తున్నాయి.

చూసేవాళ్లకు మనం మంచి హోదాలో ఉండాలి. రిచ్ లుక్, స్టేటస్ మెయింటైన్ చేయాలి అని భ్రమలో ఉన్నాం.గారాబంతో పెరిగిన వారు మధ్యలో మారమంటే మారడం అస్సలు జరగదు..

వారిని కష్ట పెట్టమని కాదు ఇక్కడ చెప్పేది కష్టం గురించి తెలిసేలా పెంచండి. కష్ట%శీ%, డబ్బు, సమయం, ఆరోగ్యం విలువ తెలియకపోతే. వారికి జీవితం విలువ తెలియదు.

ప్రేమతో, గారాబంగా మనం చేస్తున్న తప్పుల వలన కొందరు యువత 15 ఏళ్లకే ప్రేమ – దోమ అనటం,సిగరెట్స్, మందు, బెట్టింగ్, డ్రగ్స్, దొంగతనాలు, రేప్ లు, హత్యలు చేస్తున్నారు.

మరి కొంతమంది సోమరిపోతులా తయారవుతున్నారు.

అభినయాలు కనపడడం లేదు, అణకువగా ఉండటం రాదు, సంస్కృతి, సంప్రదాయాలు పట్టించుకోవడం లేదు.

ఇలాగే ఉంటే కొంత కాలానికి తల్లి దండ్రులను గౌరవించే పద్ధతి కూడా లేకుండా పోయినాఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు.

భార్యకు వంట వండటం సరిగా రాదని నేటి యువత బిర్యానీలు, కర్రీ పాయింట్ ల వెంట పడుతూ చిన్న వయసులోనే గ్యాస్టిక్ అల్సర్, గాల్ బ్లాడర్ స్టోన్స్ , కిడ్నీ స్టోన్ ల బారిన పడుతున్నారు.

మరొక ఫ్యాషన్ ఏమిటంటే పెరుగు మజ్జిగ తీసుకుంటే వాంతులు చేసుకోవడం. కొన్ని ఆహార పదార్థాలు ఎంత ఆరోగ్యకరమైన కూడా వాళ్లకు అనవసరం.

కాలేజీ పిల్లలయితే సరిగ్గా ఒక పిడికిలి పట్టేంత టిఫిన్, లంచ్ చిన్న బాక్సు రైస్.చాలామంది ఫ్రూట్స్ అసలుతినరు.గర్భవతులైన తరువాత వారి బాధలు వర్ణనాతీతం. టోటల్ మెడిసిన్ మీద డిపెండ్ అవడం, 100 లో 90 మంది సిజేరియన్ ద్వారా పిల్లల్ని కంటున్నారంటే వారి శారీరక పటుత్వం ఎంత పడిపోయిందో ఆలోచించండి. అలా ఉంటే పుట్టే పిల్లలు కూడాఏదో ఒక జన్యులోపంతో పుడుతున్నారు. 03వ తరగతి పిల్లాడికి సోడాబుడ్డి లాంటి కళ్ళద్దాలు. 05వ తరగతి వారికి అల్సర్, బీపీలు.10వ తరగతి దాటేలోపు ఎన్నో ఆరోగ్య సమస్యలొస్తున్నాయి. వీటన్నికి కారణం మనం. మన పిల్లలను సరైన పద్ధతిలో పెంచక పోవడమే. అందుకే తల్లి దండ్రులు మారాలి. రేపటి సమాజానికి ఏమి నేర్పుతున్నామో ఒక్కసారి ఆలోచన చేయండి. సంస్కృతి సాంప్రదాయం అంటే ఏమిటి. కేవలం గుడికి , దర్గా లకు వెళ్లి పూజలు, ప్రార్థనలు చేసి మన సంస్కృతి సాంప్రదాయం అని పిల్లలకు అలవాటు చేస్తున్నాము. అది మాత్రమే కాదు.

సాంప్రదాయం అంటే అలా అనుకోవడం కొంత పొరపాటు.పిల్లలకు బాధ్యత,మర్యాద, గౌరవం,కష్టం,నష్టం,ఓర్పు,సహనం,దాతృత్వం ప్రేమ,అనురాగం, సహాయం, సహకారం, నాయకత్వం,

మానసిక ధృఢత్వం, కుటుంబ బంధాలు, అనుబంధాలు,

దైవ భక్తి, దేశ భక్తి

కొంచెం కష్టమైనా సరే ఇవి తప్పక చిన్న వయసులోనే పిల్లలకు అలవాటు చేయాలి. మంది కోసం బ్రతకద్దు మన ఆరోగ్యం, మన ఆనందం కోసం బ్రతుకుదాం.ఇవన్నీ అలవాటు అయితే ఆరోగ్యం, మానసిక పరిస్థితి, సామాజిక సృహ, ఉత్తమ జీవన విధానం వారికి అందించిన వారమవుతాం.

భావితరాల పిల్లల కోసం ,పిల్లలను మార్చే బాధ్యత మన అందరిపై కలదు.చదివిన వారందరి విన్నపం.దయచేసి మీ మిత్రులకు బంధువులకు షేర్ చేయండి.ఈ మేసేజ్ చదివి అందరూ మారిపోతారు అని నేను అనుకోవడం లేదు.

కనీసం ఒక్కరు అయిన మారుతారని ఉద్దేశంతో ఈ మేసేజ్ పెడుతున్నాను.

మీ కె. శివ శంకర్

ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్. కోదాడ టౌన్ పోలీస్ స్టేషన్.

# సడెన్‌గా ఆ ఎమ్మెల్యేలతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ..



ఒక్కరు.. ఒకే ఒక్కరు తప్పా.. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలంతా సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. కడియం శ్రీహరి మినహా బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన తొమ్మిది మంది ఎమ్మెల్యేలతో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. సుప్రీంకోర్టు తీర్పు, స్పీకర్ నోటీసులపైనే ప్రధానంగా చర్చించినట్లు తెలుస్తోంది. ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి కూడా హాజరయ్యారన్న సమాచారంతో అసలేం జరగబోతోందన్న ఉత్కంఠ నెలకొంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుపై గెలిచి కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు బీఆర్ఎస్ నేతలు. ఇక విచారణ జరిపిన ధర్మాసనం పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు సూచించింది. ఫిరాయింపు పిటిషన్లను సంవత్సరాల తరబడి పెండింగ్‌లో పెట్టడం సమంజసం కాదని.. పార్టీ ఫిరాయింపులకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉందని సూచించడంతో స్పీకర్ గడ్డం ప్రసాద్ పదిమంది ఎమ్మెల్యేలకు నోటీసులు పంపారు. ఆ నోటీసులకు ఇప్పటికే ఒకరిద్దరు ఎమ్మెల్యేలు సమాధానం ఇవ్వగా మిగిలిన వారి ఆన్సర్ కోసం స్పీకర్ చూస్తున్న టైమ్‌లో రేవంత్‌తో ఎమ్మెల్యేల భేటీ ఇంట్రెస్టింగ్‌గా మారింది. ఇప్పటికే స్పీకర్ నోటీసులకు స్పందించి%ూ% పార్టీ మారలేదని చెప్తూ వస్తున్న గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి మరోమారు తాను బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నానని చెప్పారు.

# పేదల కోసం, కార్మికుల కోసం, రైతుల కోసం ఆయన సాగించిన పోరాటం ఎప్పటికీ చిరస్మరణీయం..

- నమ్మిన సిద్ధాంతం కోసం జీవితాంతం పని చేసిన కి.శే. కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి...
- సిద్ధాంతాలు చెప్పడమే కాదు. నమ్మిన సిద్ధాంతం కోసం 65 సంవత్సరాలు నిబద్ధతతో జీవించిన వ్యక్తి కి.శే. కామ్రేడ్ సురవరం..
- కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభలో పాల్గొన్న ఎమ్మెల్యేలు సాంబశివరావు, నాగరాజు...







**నమస్తే హైదరాబాద్ :** "కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి నిజమైన ప్రజానాయకుడు. పేదల కోసం, కార్మికుల కోసం, రైతుల కోసం ఆయన సాగించిన పోరాటం ఎప్పటికీ చిరస్మరణీయమై ఉంటుందని తెలియజేస్తు హన్మకొండ నక్కలగుట్ట హరిత కాకతీయ

హోటల్ నందు సిపిఐ జాతీయ మాజీ కార్యదర్శి మాజీ ఎంపీ కీర్తిశేషులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి గారి సంస్కరణ సభలో సిపిఐ కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తో కలిసి పాల్గొన్న వర్ధన్నపేట నియోజకవర్గ

ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు....

తొలుత కి.శే..కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు..

అనంతరం కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు శాలువాతో సత్కరించారు..

అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ:-...

కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి నిజమైన ప్రజానాయకుడు. పేదల కోసం, కార్మికుల కోసం, రైతుల కోసం ఆయన సాగించిన పోరాటం ఎప్పటికీ చిరస్మరణీయమై ఉంటుందని. ఆయనలోని నిజాయితీ, క్రమశిక్షణ, సేవా తపన ప్రతి ఒక్కరికీ ఆదర్శం. అలాంటి గొప్ప నాయకుడితో ఉన్న అనుబంధం గర్వకారణం" అని ఎమ్మెల్యే నాగరాజు అన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం జీవితాంతం పని చేసిన కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి పేరు చరిత్రలో శాశ్వతంగా ఉండే విధంగా రాష్ట్ర మంత్రిమండలితో చర్చించి ఒక మంచి నిర్ణయం తీసుకుంటామని ఎమ్మెల్యే నాగరాజు పునరుద్ఘాటించారు.

"సిద్ధాంతాలు చెప్పడమే కాదు. నమ్మిన సిద్ధాంతం కోసం 65 సంవత్సరాలు నిబద్ధతతో జీవించడం ద్వారా సురవరం కు ఆ గౌరవం దక్కింది. వారు ఏ జెండాను మోశారో, ఏ జెండా మోయడం గొప్పగా భావించారో.. చివరి శ్వాస తర్వాత కూడా ఆ జెండా నీడనే విశ్రమించడం అత్యంత అరుదు.

ప్రజలతో గుర్తింపబడిన మహనీయుల పేర్లు ఈ రాష్ట్రంలో శాశ్వతంగా నిలవాలి గొప్ప సంకల్పంతో మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలుగు విశ్వ విద్యాలయానికి సురవరం ప్రతాపరెడ్డి పేరు, కోఠీ మహిళా విద్యాలయానికి వీర నారి చాకలి ఐలమ్మ పేరు, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హాండ్లూమ్ టెక్నాలజీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరును పెట్టుకున్నాము..

ఒక ప్రాంతం నుంచి సమాజంలో గుర్తింపు పొంది ఉన్నప్పుడు చెప్పుకోవడానికి ఆ ప్రాంత వాసులకు గర్వంగా ఉంటుంది. మొదటి తరంలో సురవరం ప్రతాపరెడ్డి, బూర్గుల రామకృష్ణా రావు, రెండో తరంలో జైపాల్ రెడ్డి, సురవరం సుధాకర్ రెడ్డి మహబూబ్‌నగర్ జిల్లాకు వన్నె తెచ్చారు. వారెప్పుడు సమాజంలో గౌరవం పొందుతూనే ఉంటారు. ప్రస్తుతం సమాజంలో ప్రజాస్వామిక మూల సిద్ధాంతానికి విరుద్ధంగా పెరిగిపోతున్న విపరీత పోకడలను అడ్డుకోవలసిన అవసరం ఉంది. ప్రజల ప్రాథమిక హక్కులను హరించే ప్రమాదకర పరిస్థితులను తలెత్తుతున్నాయి. ప్రజలను చైతన్య పరిచే ఆలోచన ఎవరూ చేయడం లేదు. అందుకోసం ఐక్య కార్యాచరణ నిర్మించుకోవాలి. అప్పుడే సురవరం లాంటి నేతకు ఘనమైన నివాళి.." అని ఎమ్మెల్యే నాగరాజు అన్నారు...ఓటు చోరీ తో గద్దెనిక్కిన బీజేపీ ప్రభుత్వం ఏ రాష్ట్రంలో ఎన్నిక జరిగితే అక్కడ తప్పుడు ఓటర్లతో గెలుస్తూ వస్తుంది. కావున ప్రజలందరూ బీజేపీ ప్రభుత్వాన్ని గమనించి రాబోయే రోజుల్లో తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు సూచించారు... ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ, రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.....

# ప్రపంచ ఫిజియోథెరపీ డే సందర్భంగా డాక్టర్లను ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే నాగరాజు....

- ఫిజియోథెరపీ అనేది ఆరోగ్యరంగంలో అత్యంత కీలకమైన విభాగం...
- ఫిజియోథెరపీ వైద్యులు సేవా దృక్పథంతో పనిచేస్తూ సమాజ ఆరోగ్యాన్ని కాపాడుతున్నారు..
- ఫిజియోథెరపిస్ట్ తొలి సంస్థాపన వేడుకలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు.









**నమస్తే హైదరాబాద్ :** ప్రపంచ ఫిజియోథెరపీ డే సందర్భంగా హన్మకొండ సుబేదారి లోని ఎస్సార్ కన్వెన్షన్ హాల్ నందు లయన్స్ క్లబ్ హన్మకొండ ఫిజియోథెరపిస్ట్ తొలి సంస్థాపన వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న

వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు..

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు ఫిజియోథెరపీ వైద్యులను, విద్యార్థి విద్యార్థినీలను ఘనంగా సన్మానించి మెడల్స్ ప్రధానం చేశారు....

అనంతరం ఫిజియోథెరఫీ వైద్యుల బృందం ఎమ్మెల్యే నాగరాజు ను శాలువాతో ఘనంగా సత్కరించి ఫీల్డ్ ప్రధానం చేశారు....

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు ఫిజియోథెరపీ డాక్టర్లను ఉద్దేశించి మాట్లాడుతూ:-

...

"ఫిజియోథెరపీ అనేది ఆరోగ్యరంగంలో అత్యంత కీలకమైన విభాగం. రోగుల ఆరోగ్య పునరుద్ధరణలో, శరీర నొప్పులు, గాయాలు, స్ట్రోక్‌లు, శస్త్రచికిత్సల అనంతర పునరావాసంలో మీరు చేస్తున్న సేవలు అమూల్యం. మీ కృషి వల్ల అనేకమంది తిరిగి సాధారణ జీవితాన్ని గడపగలుగుతున్నారు. వైద్యరంగంలో మీ పాత్రకు సమాజం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుంది.

మీరు సేవా దృక్పథంతో పనిచేస్తూ సమాజ ఆరోగ్యాన్ని కాపాడుతున్నారు. మీలాంటి ఫిజియోథెరపిస్టులు ఎక్కువగా ముందుకు వస్తే రోగులు ఔషధాలపై ఆధారపడకుండా సహజ పద్ధతుల్లోనే ఆరోగ్యాన్ని తిరిగి పొందగలుగుతారు.

ప్రభుత్వం తరపున మీ వృత్తి అభివృద్ధికి అవసరమైన సహకారం అందించడానికి కృషి చేస్తాం. మీ అందరి కృషి వలన ప్రజల్లో ఆరోగ్యజాగృతి పెరుగుతుందని నమ్ముతున్నాను" అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ పెరుమండ్ల రామకృష్ణ, ఫిజియోథెరపీ డాక్టర్ల కమిటీ, లయన్స్ క్లబ్ కమిటి వారు, ఫిజియోథెరపీ ట్రైనింగ్ డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు....

# కేంద్ర మంత్రికి ఫోన్.. క్షణాల్లో రాష్ట్రానికి..

అమరావతి, సెప్టెంబర్ 08: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఏపీకి 17,293 మెట్రిక్ టన్నుల యూరియా దిగుమతి చేసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు సోమవారం నాడు అమరావతిలో స్పందించారు. రాష్ట్రానికి 17,293 మెట్రిక్ టన్నుల యూరియా వస్తుందని, అది కాకినాడు పోర్టులో దిగుమతి అవుతుందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో అత్యవసరంగా యూరియా కోసం ఎదురు చూస్తున్న జిల్లాలకు యుద్ధ ప్రాతిపదికన దాన్ని తరలించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. రైతులకు ఎక్కడా యూరియా సమస్య లేకుండా చూడాలని స్పష్టం చేశారు. ఏపీలో ప్రస్తుతం 80,503 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయని మంత్రికి అధికారులు వివరించారు.

యూరియాను బ్లాక్ మార్కెటింగ్ చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. ఎరువుల కేటాయింపు అంశంపై కేంద్ర మంత్రి నడ్డాతో సీఎం చంద్రబాబు మాట్లాడారని.. అందువల్లే రాష్ట్రానికి యూరియా కేటాయింపులు జరిగాయని మంత్రి అచ్చెన్న వివరించారు. క్షేత్ర స్థాయికి వెళ్లి రైతులకు ఎరువులపై భరోసా ఇవ్వాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆయన ఆదేశించారు. రబీ సీజన్‌కు కేంద్రం 9.3 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను రాష్ట్రానికి కేటాయించిందని.. ఈ నేపథ్యంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రైతులకు మంత్రి అచ్చెన్నాయుడు భరోసా ఇచ్చారు.

సమీక్షిస్తూ.. కేంద్ర మంత్రికి ఫోన్..

మరోవైపు అమరావతిలోని ఆర్టీజీఎస్ నుంచి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. యూరియా సరఫరా, ఉల్లి కొనుగోళ్లు, తురకపాలెం గ్రామంలో ఆరోగ్య పరిస్థితిపై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. రైతులకు ఎక్కడా యూరియా సమస్య లేకుండా చూడాలని ఈ సందర్భంగా ఆదేశించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 80,503 మెట్రిక్ టన్నుల ఎరువుల నిల్వలు ఉన్నాయని ఈ సందర్భంగా సీఎంకు ఉన్నతాధికారులు తెలిపారు.





మరో 10 రోజుల్లో 23,592 వేల మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి వస్తుందని అధికారులు వివరించారు. నిత్యావసర వస్తువుగా ఉన్న యూరియాను బ్లాక్ మార్కెటింగ్ చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.ఎరువుల కేటాయింపు అంశంపై జరిపిన సమీక్షలోనే కేంద్ర మంత్రి నడ్డాతో సీఎం చంద్రబాబు ఫోన్లో మాట్లాడారు. ఈ నేపథ్యంలో కాకినాడ తీరానికి వచ్చే నౌకలో 7 రేక్‌ల యూరియాను ఏపీకి కేటాయించాలని కేంద్ర మంత్రిని సీఎం చంద్రబాబు కోరారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారు. వచ్చే రబీ సీజన్‌కు ఇప్పటి నుంచే యూరియా సరఫరా ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి రైతులకు ఎరువులపై భరోసా ఇవ్వాలని సూచించారు. ఇక కర్నూలు మార్కెట్‌లో ఉల్లి కొనుగోళ్లు, మద్దతు ధరపైనా సమీక్ష చేశారు. ఉల్లి ధర క్వింటాకు రూ.1,200 తగ్గకుండా చూడాలని స్పష్టం చేశారు.

రైతులు ఎవరైనా క్వింటాకు రూ.1,200 కంటే తక్కువ ధరకు అమ్ముకుంటే... ఆ మేరకు ప్రభుత్వం చెల్లిస్తుందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. కర్నూలు జిల్లా కోడుమూరులో పురుగుమందు డబ్బాతో ఆత్మహత్య డ్రామా ఆడిన వారిపై విచారణ చేస్తున్నామని ఈ సందర్భంగా సీఎంకు అధికారులు తెలిపారు. పంటను కనీసం మార్కెట్‌కు తీసుకు రాకుండా.. పురుగుమందు తాగినట్లు డ్రామా ఆడిన వారిపై చర్యలు తీసుకుంటున్నామని అధికారులు వివరించారు.

అరకు కాఫీకి సోకిన 'కాయ తొలుచు' తెగులుపైనా సీఎం చంద్రబాబు సమీక్షించారు. కాఫీ తోటలకు సోకిన తెగులును ఇతర ప్రాంతాలకు సోకకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సీఎం స్పష్టం చేశారు. ఇప్పటివరకు 80 ఎకరాలకు మాత్రమే తెగులు సోకిందని.. అందులో 60 ఎకరాలు తొలగించామని అధికారులు వివరించారు. తురకపాలెం ఆరోగ్య పరిస్థితిపైనా ఎప్పటికప్పుడు సమీక్షించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.

పెన్షన్లు, ఉచిత గ్యాస్, ఆర్టీసీ సహా వివిధ ప్రభుత్వ శాఖలు అందిస్తున్న పౌర సేవల్లో సంతృప్త స్థాయిపై సీఎం సమీక్షించారు. పౌర సేవల సంతృప్త స్థాయిపై ఇక నుంచి ప్రతీ వారం సమీక్షిస్తానని అధికారులకు ఆయన స్పష్టం చేశారు. ప్రజల నుంచి వ్యక్తమయ్యే అభిప్రాయాలను డేటా అనలిటిక్స్ ద్వారా విశ్లేషిస్తామని స్పష్టం చేశారు. కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్లు రాష్ట్ర స్థూల ఉత్పత్తి పెరిగేందుకు ఏ మేరకు ఉపకరిస్తుందో చూడాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.




# సినిమా



## తేజ సజ్జ షాకింగ్ కామెంట్స్

యంగ్ హీరో తేజ సజ్జ ప్రస్తుతం టాక్ ఆఫ్ ది టౌన్ అయ్యాడు. చైల్డ్ ఆర్టిస్ట్ గా కెరీర్ మొదలు పెట్టిన తేజ ఇప్పుడు హీరోగా మారాడు. వరుసగా సినిమాలు చేస్తూ దూసుకుపోతున్నాడు. విభిన్న కథలను ఎంచుకుంటూ సినిమాలు చేస్తూ ఆకట్టుకుంటున్నాడు. ఈ క్రమంలోనే జాంబిరెడ్డి, హనుమాన్‌లాంటి డిఫరెంట్ కథలతో హిట్స్ అందుకున్నాడు. అంతకు ముందు ఓ బేబీ సినిమాలో స్పెషల్ పాత్రలో నటించాడు. ఆతర్వాత ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో వచ్చిన హనుమాన్ సినిమా ఎంత పెద్ద విజయం సాధించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. హనుమాన్ సినిమా ఏకంగా రూ.300కోట్లకు పైగా వసూల్ చేసి నయా రికార్డ్ క్రియేట్ చేసింది. ఇక ఇప్పుడు మిరాయ్ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. మైథలాజికల్ థ్రిల్లర్ గా మిరాయ్ సినిమా తెరకెక్కుతుంది.మిరాయ్ సినిమా ఈనెల 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా ప్రమోషన్స్ లో చాలా బిజీగా ఉన్నాడు తేజ సజ్జ. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తేజ సజ్జ మాట్లాడుతూ.. ఆ పెద్ద డైరెక్టర్ నన్ను 15 రోజులు వాడుకుని వదిలేశాడు అని చెప్పి షాక్ ఇచ్చాడు. ఓ పెద్ద దర్శకుడు తనకు కథ చెప్తే ఒకే చేశానని చెప్పాడు.. కానీ ఆ దర్శకుడు తనను మోసం చేశాడని తేజ చెప్పుకొచ్చాడు. ఇంతకూ ఆ దర్శకుడు ఎవరంటే..తేజ మాట్లాడుతూ.. ఓ పెద్ద డైరెక్టర్ నన్ను కలిసి కథ చెప్పాడు. కథ చాలా బాగుంది. కథ నచ్చడంతో నేను సినిమా చేస్తానని చెప్పాను. 15 రోజుల పాటు షూటింగ్ కూడా చేశా.. అయితే ఆతర్వాత నా ప్లేస్‌లో వేరొక హీరోని తీసుకున్నారు. నన్ను మాక్ షూటింగ్ కోసమే తీసుకున్నారని, అందుకే 15 రోజుల పాటు వాడుకొని వదిలేశారని ఆ తర్వాత తెలిసింది అని చెప్పుకొచ్చాడు తేజ. అయితే ఆ దర్శకుడు ఎవరు.? తన ప్లేస్ లో రీప్లేస్ చేసిన హీరో ఎవరు అనేది చెప్పలేదు. తేజ చేసిన కామెంట్స్ ఇప్పుడు ఇండస్ట్రీలో.. సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.





## మీకూ నోటి చిగుళ్ల నుంచి రక్తస్రావం అవుతుందా?

చిగుళ్ళలో రక్తస్రావం అనేది దంత ఆరోగ్యానికి మాత్రమే సంబంధించినదని అందరూ అనుకుంటారు. కానీ దీని వెనుక వివిధ కారణాలు ఉన్నాయని మీకు తెలుసా? గుండె జబ్బు ఉన్నవారిలో చిగుళ్ళలో రక్తస్రావం జరుగుతుందని ఇటీవలి అధ్యయనాలు వెల్లడించాయి. హార్వర్డ్ హెల్త్ నిర్వహించిన ఈ అధ్యయనం మరికొన్ని ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది. నోటి ఆరోగ్యం మంచిది కాకపోయినా, పేలవంగా ఉన్నా గుండె జబ్బుల ప్రమాదం పెరుగుతుందని పేర్కొంది. ఎందుకంటే చిగుళ్ళకు, గుండెకు మధ్య ఎలాంటి సంబంధం ఉంటుందో అని అందరూ అనుకుంటారు. కానీ పరిశోధకులు దీని గురించి మరింత సమాచారం అందించారు. నోటి ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలో కొన్ని విషయాలు కూడా పంచుకున్నారు. ఇక్కడ ఆ వివరాలు తెలుసుకుందాం..

కొంతమందికి పళ్ళు తోముకునేటప్పుడు, తినేటప్పుడు చిగుళ్ళ నుంచి రక్తస్రావం జరుగుతుంది. ఇది క్రమం తప్పకుండా జరిగితే మందులు తీసుకుంటారు. అది నయమైతే అంతటితో వదిలేస్తారు. కానీ హార్వర్డ్ హెల్త్ వెల్లడించిన సమాచారం ప్రకారం..చిగుళ్ళలో వాపు, రక్తస్రావం వంటి సమస్యలను ఎదుర్కొనే వ్యక్తికి గుండె సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని వెల్లడించింది.

అధ్యయనం ఏం చెబుతోందంటే?

చిగుళ్ల వ్యాధికి, గుండె జబ్బులకు ప్రత్యక్ష సంబంధం ఉందా లేదా అనేది స్పష్టంగా తెలియదు. కానీ పరిశోధకులు దీనికి ఒక కారణం ఉందని చెబుతున్నారు. చిగుళ్లలో రక్తస్రావం కలిగించే బ్యాక్టీరియా దీనికి కారణం. అదే బ్యాక్టీరియా నోటి ద్వారా రక్తప్రవాహంలోకి ప్రవేశించి రక్త నాళాలలో వాపును పెంచుతుంది. ఫలితంగా ఇది గుండె పనితీరును ప్రభావితం చేస్తుంది. ఇవన్నీ గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతాయి. ఇది బ్యాక్టీరియా వల్ల మాత్రమే కాదు. చిగుళ్లలో రక్తస్రావం అయినప్పుడు, రోగనిరోధక వ్యవస్థ కూడా క్షీణిస్తుంది. ఈ ప్రతిచర్య రక్త నాళాలను దెబ్బతీస్తుందని పరిశోధకులు తెలిపారు. గుండెకు, దంతాలకు హాని కలిగించే అలవాట్ల వల్ల సమస్యలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా ధూమపానం ప్రధాన కారకం. కొన్ని సందర్భాల్లో వంశపారంపర్యంగా కూడా ఇలా జరుగుతుంది. ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడం, ఎక్కువగా ప్రాసెస్ చేసిన ఆహారాన్ని తీసుకోవడం, వ్యాయామం చేయకపోవడం వల్ల నోటి ఆరోగ్యమే కాకుండా గుండె ఆరోగ్యానికి కూడా హాని కలుగుతుంది. కానీ చిగుళ్ళ నుంచి రక్తస్రావం కావడానికి ముందు కొన్ని లక్షణాలు కనిపిస్తాయి. వీటిని అశ్రద్ధ చేయకూడదు.



## కంటికి కునుకు కరువైతే రోగాలన్నీ క్యూ కట్టేస్తాయ్..!

ఆరోగ్యంగా ఉండటానికి ఆరోగ్యకరమైన ఆహారం ఎంత ముఖ్యమో, మంచి నిద్ర కూడా అంతే ముఖ్యం. సరైన నిద్ర లేకపోతే వివిధ ఆరోగ్య సమస్యలు చుట్టుముడతాయి. నిద్ర లేకపోవడం మానసిక చికాకును కలిగించడమే కాకుండా గుండె, కడుపు సంబంధిత సమస్యలను కూడా కలిగిస్తుంది. అంతేకాదు నిద్ర ఆరోగ్యాన్ని నేరుగా ప్రభావితం చేస్తుందని అనేక అధ్యయనాలు సైతం నిరూపించాయి. ఇది కొన్ని లక్షణాల ద్వారా స్పష్టంగా కనిపిస్తుంది. కానీ మనం వాటిని సకాలంలో గుర్తించడంలో విఫలమైతే సమస్య తీవ్రంగా మారవచ్చు. అందువల్ల మన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి 7 నుంచి 8 గంటల నిద్ర పొందడం చాలా ముఖ్యం. కాబట్టి సరైన నిద్ర లేనప్పుడు ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయి? మన ఆరోగ్యం ఎలా క్షీణిస్తుంది? ఏ వ్యాధులు కనిపిస్తాయో ఇక్కడ తెలుసుకుందాం..

మెదడుకు చేటు

రోజుకు 7 నుంచి 8 గంటలు నిద్రపోని వ్యక్తులు క్యాన్సర్, స్ట్రోక్, గుండె జబ్బులు, మధుమేహం వంటి తీవ్రమైన వ్యాధుల బారిన పడే ప్రమాదం గణనీయంగా ఎక్కువగా ఉందని అనేక అధ్యయనాలు నిరూపించాయి. ఒక అధ్యయనం ప్రకారం తగినంత నిద్ర లేకపోవడం మెదడును తీవ్రంగా దెబ్బతీస్తుంది. ఇది వివిధ వ్యాధులకు దారితీస్తుంది.

మలబద్ధకం సమస్య

నిద్ర లేకపోవడం జీర్ణవ్యవస్థను కూడా ప్రభావితం చేస్తుంది. నిద్రలేమితో బాధపడేవారు తరచుగా మలబద్ధకం సమస్యతో బాధపడతారు. దీనికి సకాలంలో చికిత్స చేయకపోతే పేగు సంబంధిత వ్యాధులు వంటి తీవ్రమైన పరిస్థితికి దారితీస్తుంది.

## భారత జట్టుకు భారంగా మారిన గంభీర్ ఫేవరేట్..

ఆసియా క్రికెట్‌లో అతిపెద్ద టోర్నమెంట్ అయిన ఆసియా కప్‌లో భారత జట్టు అత్యధిక విజయాలు సాధించింది. గతసారి రోహిత్ శర్మ కెప్టెన్సీలో టీం ఇండియా విజేతగా నిలిచింది. ఈసారి సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో యంగ్ టీం విజయానికి సిద్ధమవుతోంది.

ఆసియా కప్ (%ూంఱఎ జబజూ% 2025) కోసం జట్టులోని ఆటగాళ్లందరూ మైదానంలో చెమటలు పడుతున్నారు. కానీ ఇక్కడ చెప్పబోయే టీమిండియా ఆటగాడి గురించి చెబితే ఆశ్చర్యపోతారు. అతని ప్రదర్శన సందేహాస్పదంగా ఉంది. ఈ ఆటగాడు జట్టుకు భారంగా మారవచ్చని చెబుతున్నారు. అయినప్పటికీ, గౌతమ్ గంభీర్ ఈ ఆటగాడిని ప్లేయింగ్-ఎలెవన్‌లో చేర్చుకుంటే టీమిండియాకు భారంగా మారనున్నాడు.

ఆసియా కప్‌లో జట్టుకు సమస్యగా మారే ఛాన్స్..

ఆసియా కప్ (%ూంఱఎ జబజూ% 2025) సెప్టెంబర్ 9 నుంచి ప్రారంభం కానుంది. ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కలిసి జట్టు విజయం కోసం ఒక వ్యూహాన్ని రూపొందించారు. కానీ, భారత జట్టు ఆల్ రౌండర్ ఆటగాడు శివం దూబే జట్టుకు సమస్యగా మారవచ్చు.శివమ్ దూబేకు జట్టులో నిరంతరం అవకాశాలు లభిస్తున్నాయి. కానీ, అతని ప్రదర్శన అంచనాలకు తగ్గట్టుగా లేదు. ఇటువంటి పరిస్థితిలో, గౌతమ్ గంభీర్ ఆ ఆటగాడికి అవకాశం ఇస్తే, అతను జట్టుకు సమస్యలను సృష్టించవచ్చు.



టీ20 ప్రపంచకప్‌లో నిరాశపరిచిన శివం దూబే..

2024 ఐసీసీ టీ20 ప్రపంచ కప్‌లో ఆల్ రౌండర్ శివం దుబేకి రోహిత్ శర్మ స్థిరమైన అవకాశాలు ఇచ్చాడు. అతను జట్టు కోసం ప్రత్యేకంగా ఏమీ చేయలేకపోయాడు. అతను ఆఫ్ఘనిస్తాన్‌పై 10 పరుగులు, బంగ్లాదేశ్‌పై 34 పరుగులు, ఆస్ట్రేలియాపై 28 పరుగులు చేశాడు. ఇంగ్లాండ్‌పై సున్నాతో అవుట్ అయ్యాడు.

ఆ తరువాత కూడా, కెప్టెన్ రోహిత్ ఆ ఆటగాడికి ఫైనల్‌లో స్థానం కల్పించాడు. అక్కడ అతను దక్షిణాఫ్రికాపై 16 బంతుల్లో 27 పరుగులు చేసి 3 ఫోర్లు, ఒక సిక్సర్ కొట్టాడు.

శివం దూబే టీ20 ప్రదర్శన ఎలా ఉంది?

భారత ఆటగాడు శివం దూబే 2019 సంవత్సరంలో బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా తరపున అరంగేట్రం చేశాడు. దీని తర్వాత, అతను 2019, 2020 సంవత్సరాల్లో జట్టులో భాగమయ్యాడు. ఆ తర్వాత, ఆ ఆటగాడిని జట్టు నుంచి తొలగించారు. ఆ తర్వాత, అతను 2023 సంవత్సరంలో టీమిండియాకు తిరిగి వచ్చే అవకాశం పొందాడు.

ఆ తరువాత, అతనికి భారత జట్టులో అవకాశాలు లభించాయి. శివం దుబే ఇప్పటివరకు టీం ఇండియా తరపున మొత్తం 35 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడాడు. ఈ కాలంలో అతను 531 పరుగులు చేశాడు. ఇందులో 4 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అలాగే, అతను మొత్తం 13 వికెట్లు పడగొట్టాడు.

గత 10 ఇన్నింగ్స్‌లలో శివమ్ ఒక్క పరుగూ చేయలే..

శివం దూబే ఆసియా కప్ జట్టులో ఎంపికయ్యాడు. అతను చాలా కాలంగా జట్టులో ఉన్నాడు. కానీ, అతని గత 10 ఇన్నింగ్స్‌లను పరిశీలిస్తే, అతను ఒక్క హాఫ్ సెంచరీ కూడా చేయలేదు. అతను చివరిగా ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో మైదానంలో ఆడాడు. అప్పటి నుంచి ఈ ఆటగాడు ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. ఇది జట్టుకు సమస్యగా మారవచ్చు. అతను మే నెలలో గుజరాత్ టైటాన్స్‌తో తన చివరి మ్యాచ్ ఆడాడు. ఆ తర్వాత ఇప్పుడు అతను నేరుగా ఆసియా కప్ జట్టులో భాగమయ్యాడు.

ఆసియా కప్ 2025 కోసం భారత జట్టు: సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్, జితేష్ శర్మ (వికెట్ కీపర్), జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, సంజు శాంసన్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా.



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..